RNI NO: TEL/TEL/2009/28544

సంపుటి : 18 సంచిక : 123 Vol : 18 Issue : 123

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

# పీపుల్స్ డైరీ

సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

వరంగల్, గురువారం 9 జూలై 2026
Warangal, Thursday 9 July 2026

పేజీలు : 08 వెల రూ : 4-00

Pages : 08 Price : 4-00



ఆశ్రునివాళి

సీనియర్ సిటిజన్, పరకాల స్వర్ణకార సంఘం మాజీ అధ్యక్షులు, వేములపల్లి మాజీ ఉపసర్పంచ్ గుగిళ్ల చంద్రసేన గారు పరమపదించారని తెలుపుటకు చింతిస్తున్నాం... మీ అకాల మరణం మమ్మల్ని ఎంతో కలిచివేసింది... మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థిస్తూ...



కీ॥ శే॥ గుగ్గిళ్ళ చంద్రసేనం గారు

ఇట్లు
మీ కుటుంబ సభ్యులు


# తెలంగాణ చేపలకు గ్లోబల్ గేట్‌వే

## ప్రపంచ మార్కెట్‌లో తెలంగాణ చేప గంతులు!

- అంతర్జాతీయ బాట పట్టనున్న చేపలు
- దేశంలోనే తొలి ఇంటర్నేషనల్ మంచినీటి చేపల ఎగుమతుల కేంద్రం?
- ప్రపంచ స్థాయి వేదిక కానున్న కోహెడ
- మత్స్యరంగానికి ఇదో మైలురాయి
- సుమారు 5 వేలమందికి ఉపాధి లభించే ఛాన్స్



**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ :** తెలంగాణ మత్స్య రంగానికి సరికొత్త గుర్తింపు లభించనుంది. హైదరాబాద్ శివారులోని కోహెడలో దేశంలోనే మొట్టమొదటిసారిగా మంచినీటి చేపల అంతర్జాతీయ ఎగుమతుల కేంద్రం ఏర్పాటు కానుంది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద ఈ మెగా ప్రాజెక్టును మంజూరు చేసింది. దీనిని సుమారు 13 ఎకరాల విస్తీర్ణంలో రూ.47 కోట్ల భారీ వ్యయంతో నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రాజెక్టు నిర్మాణ పనులకు త్వరలో రేవంత్ శంకుస్థాపన చేయనున్నారు. దేశంలో ఇప్పటివరకు కేవలం సముద్రతీర ప్రాంతాల నుంచే సముద్ర చేపల ఎగుమతుల కేంద్రాలు నడుస్తుండగా.. మంచినీటి చేపల ఎగుమతుల కోసం ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుండటం దేశంలోనే ఇదే తొలిసారి కావడం విశేషం. మంచినీటి వనరుల ద్వారా చేపల ఉత్పత్తిని సాధించడంలో తెలంగాణ రాష్ట్రం ఇప్పటికే దేశంలోనే (మిగతా 2లో...)



# త్యాగాల నేలపై తగాదాల తూటాలు

- వరంగల్‌లో నేతల మధ్య నిత్యం పోరు
- ఉద్యమాల గడ్డపై ఉద్రిక్తతల ముసుగు వీడేదెన్నడు?
- సొంత పార్టీలోనే సమరం..
- ప్రత్యర్థులతో మరో పోరు!
- వరంగల్‌లో నేతల 'నేనంటే నేనే' రాజకీయం
- కొండా-కడియం కోల్డ్ వార్.. నాయిని-దాస్యం సవాళ్ల పర్వం
- ఉమ్మడి వరంగల్‌లో రాజకీయ రచ్చ!
- ఆధిపత్య పోరుతో హీటెక్కిన ఓరుగల్లు
- జనంలో మైలేజ్ కోసమే ఇదంతా...!
- రాజుకున్న చిచ్చు చల్లారే మార్గమేది?

ఒకప్పుడు ఉద్యమాల ఊపిరిగా, ఉక్కు సంకల్పాల నేలగా నిలిచిన వరంగల్... నేడు ఆధిపత్యాల అగ్నికీలల్లో తన రాజకీయ ముఖచిత్రాన్ని వెతుకుతోంది. జెండాలు ఒక్కటైనా... జాడలు మాత్రం వేరైపోయాయి. పార్టీ ఒకటైనా... పంతాలు మాత్రం పర్వతాలవుతున్నాయి... మాటలే ఇప్పుడు కత్తులై, లేఖలే ఇప్పుడు బాణాలై, నవ్వుల వెనక నిప్పులు దాచుకుని నాయకత్వం నాయకత్వాన్నే ప్రశ్నిస్తోంది. ఒక వైపు సొంత గూటిలోనే పెత్తనం కోసం పోరు... మరోవైపు ప్రత్యర్థులపై ప్రతిసవాళ్ల వర్షం.... ఈ నేతలు మారేదెన్నడు... అభివృద్ధిపై దృష్టిపెట్టేదెన్నడు?

2లో

కొండపర్తి కిరణ్ (ప్రత్యేక ప్రతినిధి)

# 'లవ్' పోస్టర్స్

- పెళ్లికొడుకు ఊళ్లో ప్రియుడి వాల్ పోస్టర్ల రచ్చ!
- జిల్లాలో చర్చనీయాంశమైన ఘటన

**పీపుల్స్‌డైరీ–సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని తంగళ్లపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకున్న వింత ప్రేమ వ్యవహారం ప్రస్తుతం స్థానికంగా తీవ్ర సంచలనంగా మారింది. ఏడేళ్లుగా ప్రాణంగా ప్రేమించుకుంటున్న యువతిని పెద్దలు బలవంతంగా వేరే వ్యక్తికి ఇచ్చి పెళ్లి జరిపించేందుకు నిశ్చయించారనే ఆరోపణలతో ఓ ప్రియుడు అర్ధరాత్రి వేలు చేసిన వినూత్న నిరసన ఇప్పుడు రెండు జిల్లాల్లో సంచలనంగా మారింది. తెల్లవారేసరికి ఊరి గోడలపై వెలిసిన వాల్ పోస్టర్లు స్థానికులను ఒక్కసారిగా ఆశ్చర్యంలో ముంచెత్తాయి.

సిద్దిపేట జిల్లాకు చెందిన ఓ యువతి, యువకుడు గత ఏడేళ్లుగా గాఢంగా ప్రేమించుకుంటున్నారు. వీరిద్దరూ పెళ్లి చేసుకుని ఒకటి కావాలని (మిగతా 2లో...)

# కొరికేశాడు..

- విద్యార్థిపై ప్రిన్సిపాల్ లైంగిక వేధింపులు
- ప్రతిఘటించి ప్రైవేట్ పార్ట్ కొరికిన బాధితుడు
- టీసీ కోసం వెళితే కోరిక తీర్చాలంటూ ప్రిన్సిపల్ వేధింపులు..
- కొల్లాపూర్ పీజీ కళాశాలలో ఘటన


**పీపుల్స్‌డైరీ–కొల్లాపూర్ :** కొన్ని కొన్ని ఘటనలు చూస్తే ఈ సమాజం ఎటు పోతుందో అర్థంకాని పరిస్థితి. ఛీ.. ఛీ.. మరీ ఇంతగా దిగజారారేంట్రా అనిపించక మానదు. కొందరు కామంతో కళ్లుమూసుకుపోయి దారుణాలకు పాల్పడుతున్నారు. తాజాగా.. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ పట్టణంలోని పీజీ కాలేజీలో దిగ్భ్రాంతికర ఘటన వెలుగులోకి వచ్చింది. టీసీ కోసం వచ్చిన విద్యార్థి (పురుషుడు)పై ప్రిన్సిపల్ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. అసహజంగా కోరిక తీర్చాలంటూ వేధించాడు. దీంతో ప్రతిఘటించిన సదరు బాధితుడు ప్రిన్సిపల్ ప్రైవేటు పార్ట్ కొరికేశాడు.

వివరాల్లోకి వెళితే.. జగిత్యాల జిల్లాకు చెందిన విద్యార్థి కొల్లాపూర్ పట్టణంలోని పీజీ కాలేజీలో 2025లో ఎంబీఏ పూర్తి చేసాడు. పై చదువులు చదివేందుకు అవసరమైన టీసీ తీసుకోవడం కోసం రెండ్రోజుల క్రితం కాలేజీకి వచ్చాడు. టీసీ కోసం ప్రిన్సిపల్ మార్క్ పోలోనియస్‌ను కలిశాడు. ఇదే అదనుగా విద్యార్థిని లొంగదీసుకోవడానికి ప్రిన్సిపాల్ ఒత్తిడి తెచ్చాడు. తన కోరికలు (మిగతా 2లో)



# ఊసరవెల్లి చిందులు..

- మనల్ని ఎవడ్రా ఆపేది? అంటూ ఎక్స్‌ట్రాలు..
- అధికార పార్టీలను వాడుకుంటూ ఆ నేత ఆగడాలు
- బాబాయ్ కుర్చీనే పెట్టుబడిగా భూ కబ్జాలు
- ఏజెన్సీ ప్రాంతమే అతడికి ఆదాయ వనరు
- అవకాశం ఉందని అక్రమంగా పట్టా దోపిడి
- తప్పుడు పనులు చేసిందే గాక వెంకటాపురంలో చిందులేస్తున్న యువనేత
- సర్వే నం. 116 లో గుట్టు రట్టు అవుతుందని మరికొందరిలో భయం
- సర్వే నెం. 9లో కలెక్టర్ ఆదేశాల కోసం ఎదురుచూస్తున్న రెవెన్యూ యంత్రాంగం
- ఉన్నతాధికారుల చర్యలపై ప్రజల్లో ఉత్కంఠ



**ములుగు ప్రతినిధి, జూలై 8 (పీపుల్స్ డైరీ) :** అధికారంలో ఏ పార్టీ ఉంటే దాని పంచన చేరి ఆ పార్టీని వాడుకుంటూ.. చక్కటి సువర్ణ అవకాశంగా భావిస్తూ.. అందిన కాడికి ప్రభుత్వ భూములను మింగేసే.. ఓ యువనేత వాస్తవాలు కళ్ళ ముందర మెదులుతున్నప్పటికీ.. తనకు అడ్డు చెప్పే అధికారి ఎవరు లేరంటూ చిందులేస్తున్నందుకు ఏజెన్సీలో ప్రజలు ఛీ కొడుతున్నారు. పెద్ద మనిషిలా చలామణి అవుతూ.. పెద్ద పెద్ద స్కాముల్లో పెద్దన్న పాత్ర పోషించి.. మచ్చలేని మనిషిలా భుజాలు ఎగరవేస్తున్న ఈ నేతకు మొట్టికాయలు వేయాల్సిన అవసరం ఎంతైనా జనం డిమాండ్ చేస్తున్నారు.

రాష్ట్రంలో అధికారంలో ఉండేది ఏ పార్టీ అయినా అందులో ఈ నేత ఖచ్చితంగా ఉంటాడని అనడంలో ఆశ్చర్య లేదు. కేవలం తన అక్రమ దందాలకు (మిగతా 2లో...)



# దశలవారీగా రోడ్డుపైకి...

- రోడ్డెక్కిన మరో 118 ఎలక్ట్రిక్ బస్సులు
- ఆ బస్సులకు భద్రతా తనిఖీలు...

2వ పేజీలో..

# భగ్గుమన్న వర్గపోరు...

2లో

- అర్వపల్లిలో కాంగ్రెస్ శ్రేణుల మధ్య గొడవ
- రాళ్లు, కర్రలతో దాడులు చేసుకున్న వైనం
- ఎంపీ చామల, ఎమ్మెల్యే సామేల్ వర్గీయుల బాహాబాహీ
- అడ్డుకునేందుకు వెళ్లిన పోలీసులకూ గాయాలు



# త్యాగాల నేలపై.. తగాదాల తూటాలు

కొండపర్తి కిరణ్ (ప్రత్యేక ప్రతినిధి)

- వరంగల్‌లో నేతల మధ్య నిత్యం పోరు
- ఉద్యమాల గడ్డపై ఉద్రిక్తతల ముసుగు వీడేదెన్నడు?
- సొంత పార్టీలోనే సమరం.. ప్రత్యర్థులతో మరో పోరు!
- వరంగల్‌లో నేతల 'నేనంటే నేనే' రాజకీయం
- కొండా-కడియం కోల్డ్ వార్.. నాయిని-దాస్యం సవాళ్ల పర్వం
- ఉమ్మడి వరంగల్‌లో రాజకీయ రచ్చ!
- ఆధిపత్య పోరుతో హీటెక్కిన ఓరుగల్లు
- జనంలో మైలేజ్ కోసమే ఇదంతా...!
- రాజుకున్న చిచ్చు చల్లారే మార్గమేది?

*ఒకప్పుడు ఉద్యమాల ఊపిరిగా, ఉక్కు సంకల్పాల నేలగా నిలిచిన వరంగల్... నేడు ఆధిపత్యాల అగ్ని కీలల్లో తన రాజకీయ ముఖచిత్రాన్ని వెతుకుతోంది. జెండాలు ఒక్కటైనా... జాడలు మాత్రం వేరైపోయాయి. పార్టీ ఒకటైనా... పంతాలు మాత్రం పర్వతాలవుతున్నాయి... మాటలే ఇప్పుడు కత్తులై, లేఖలే ఇప్పుడు బాణాలై, నవ్వుల వెనక నిప్పులు దాచుకుని నాయకత్వం నాయకత్వాన్నే ప్రశ్నిస్తోంది. ఒక వైపు సొంత గూటిలోనే పెత్తనం కోసం పోరు... మరోవైపు ప్రత్యర్థులపై ప్రతిసవాళ్ల వర్షం.... ఈ నేతలు మారేదెన్నడు... అభివృద్ధిపై దృష్టి పెట్టేదెన్నడు?*

ఒకప్పుడు ఉద్యమాలకు ఖిల్లాగా నిలిచిన ఉమ్మడి వరంగల్ జిల్లా.. ఇప్పుడు ఆధిపత్య పోరుకు అడ్డాగా మారింది. ఇటు సొంత పార్టీలోని అగ్ర నేతల మధ్య అంతర్గత విభేదాలు, అటు ప్రతిపక్షాతో "నేనంటే నేను.. దేనికైనా సై" అనే సవాళు ప్రతిసవాళ్లతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా హీటెక్కింది. జిల్లాలో సీనియర్ల మధ్య రాజుకున్న ఈ ఆధిపత్య చిచ్చు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది.

**కొండా వర్సెస్ కడియం: సొంత పార్టీలోనే పోరు!**

అధికార కాంగ్రెస్ పార్టీలో ఉమ్మడి జిల్లాకు చెందిన ఇద్దరు అగ్రనేతల మధ్య దశాబ్దాల కాలంగా ఉన్న వైరం ఇప్పుడు మరోసారి బహిర్గతమైంది. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిల మధ్య గ్యాప్ మరింత పెరిగింది. మంత్రి అనుమతి లేకుండా, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశం నిర్వహించడం తీవ్ర దుమారానికి దారితీసింది. తన శాఖలో కడియం జోక్యం ఏంటని మంత్రి కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇది తన మంత్రిత్వ అధికారాలను కించపరచడమేనంటూ ఏకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, అధిష్ఠానానికి ఘాటుగా లేఖ రాశారు. కడియంపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఆమె పట్టుబట్టడం పార్టీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

**నాయిని వర్సెస్ దాస్యం వరంగల్ పశ్చిమలో ముదురుతున్న మాటల యుద్ధం!**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో రాజకీయం ఎప్పుడూ రసవత్తరంగానే ఉంటుంది. ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే (బీఆర్ఎస్) దాస్యం వినయ్ భాస్కర్ల మధ్య నిత్యం సాగుతున్న సవాల్-ప్రతిసవాళ్లు జిల్లాలో పొలిటికల్ హీట్‌ను పెంచుతున్నాయి. నియోజకవర్గ అభివృద్ధి, గత ప్రభుత్వ హయాంలో జరిగిన పనులు, ప్రస్తుత పాలనపై ఇరు నేతల మధ్య సోషల్ మీడియా వేదికగా, ప్రెస్ మీట్లలో "నువ్వా-నేనా" అన్నట్లుగా మాటల తూటాలు పేలుతున్నాయి. నియోజకవర్గంలో పట్టు నిలుపుకునేందుకు నాయిని ప్రయత్నిస్తుంటే, కోల్పోయిన వైభవాన్ని తిరిగి తెచ్చుకునేందుకు దాస్యం వ్యూహాలు రచిస్తున్నారు.

**'నేనంటే నేనే'.. దేనికైనా 'సై': పార్టీల మధ్య సమరం!**

ఒకవైపు అంతర్గత విభేదాలు వేధిస్తున్నా.. మరోవైపు విపక్షాలతో పోరాటంలో ఏ పార్టీ కూడా తగ్గేదేలే అంటోంది. దేనికైనా రెడీ అంటూ క్షేత్రస్థాయిలో కేడర్‌ను కాపాడుకునేందుకు, ప్రజల్లో మైలేజ్ తెచ్చుకునేందుకు నాయకులు పోటీ పడుతున్నారు.

"వరంగల్ జిల్లాలో ప్రస్తుతం నడుస్తున్న ఈ గ్రూపు రాజకీయాలు, అంతర్గత కుమ్ములాటలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. అధిష్ఠానం సకాలంలో జోక్యం చేసుకోకపోతే ఈ చిచ్చు మరింత ముదిరే ప్రమాదం ఉంది." మొత్తానికి ఉమ్మడి వరంగల్ జిల్లాలో అటు సొంత పార్టీ నేతల ఆధిపత్య పోరు, ఇటు పార్టీల మధ్య సవాల్ ప్రతిసవాళ్లతో రాబోయే రోజుల్లో రాజకీయం ఇంకెన్ని మలుపులు తిరుగుతుందో చూడాలి!

# ఊసరవెల్లి చిందులు...

(మొదటి పేజీ తరువాయి)

అధికారులెవరూ అడ్డు రాకుండా ఉండేందుకే ఊసరవెల్లి పాత్ర పోషిస్తున్నాడని వెంకటాపురం ఏజెన్సీలో ప్రజలు భావిస్తున్నారు. అందుకే కాబోలు అధికార పార్టీలనే తన ఆయుధంగా మార్చుకొని, ప్రభుత్వ భూములను కబ్జాలు చేసేందుకు ఉపయోగించుకుంటున్నట్లు ప్రచారంలో ఉంది. అధికారాన్ని అడ్డుపెట్టుకొని.. అధికారుల చేతులను కట్టేసి.. ఏజెన్సీలో పెట్రేగిపోతున్న ఈ నేత ఏ పార్టీకైనా ఉపయోగపడటం శూన్యమనే భావనలో కొందరు నేతలు ఉన్నట్లు కూడా తెలుస్తుంది. ఒకే పార్టీలో వీరి కుటుంబ సభ్యులు ఉన్నప్పటికీ ఎన్నికల సమయంలో మాత్రం వేరువేరుగా పనిచేస్తారని గుర్తించిన కొందరు నేతలు పార్టీ పెద్దలను ఆశ్రయిస్తున్నట్లు సమాచారం.

ఏజెన్సీ ప్రాంతంలో తన బాబాయి కుర్చీనే పెట్టుబడిగా పెట్టి, ప్రభుత్వ భూములు ఖాళీగా ఉన్నచోట్ల జెండా ఎగరవేయడం ఇతని నైజంగా చెప్పొచ్చు. అవకాశం ఉన్నచోట భూములను మింగేస్తూ.. అధికారుల వెన్నుదన్నుతో పట్టాదారు పాసుపుస్తకాలు పొందుతూ.. గిరిజన చట్టాలను ఖూనీ చేస్తున్నప్పటికీ.. తప్పును కప్పిపుచ్చుకునేందుకు చిందులేస్తున్న ఇతని తీరు ఆదివాసి ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది.

**116 లో అక్రమార్కుల్లో భయం..**

వాడగూడెం (జెడ్) రెవెన్యూ గ్రామంలోని సర్వే నెంబర్ 116లో గల ప్రభుత్వ భూమిలో యువనేత అక్రమ 16 ఎకరాల పట్టాపై 'పీపుల్స్ డైరీ' దినపత్రిక మంగళవారం ప్రచురించడంతో విషయం బహిర్గతం అయింది. అధికారులు పూర్తి విచారణ చేయబడితే ఇంకొందరి గుట్టు బయటకు పొక్కుతుందని మరికొందరిలో భయం పట్టుకున్నట్లు తెలుస్తుంది. ఇతనే కాకుండా అదే సర్వే నెంబర్ లో ప్రభుత్వ భూమిలో ఎందరో అక్రమార్కులు పాతుకుపోయినట్లు.. భూమి ఎక్కడో తెలియకున్న.. సాగులో లేకున్నా.. కాసులకు కక్కుర్తి పడి రెవెన్యూ అధికారులు పట్టాలు మంజూరు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. కబ్జా కోరల్లో చిక్కుకున్న ప్రభుత్వ భూమిపై అధికారులు సమగ్ర విచారణ చేపిస్తే వాస్తవాలు వెలుగు చూస్తాయి.

**9 పై విచారణలో ఆలస్యం..**

గతంలో మరికల (జెడ్) రెవిన్యూ గ్రామం, సర్వేనెంబర్ 9 లో గల 482 ఎకరాలను రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమిగా గుర్తించారు. అందులో ఎన్నో అవినీతి, అక్రమాలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. దీనిపై మండల రెవెన్యూ అధికారులు జిల్లా కలెక్టర్ కు పూర్తి నివేదిక పంపినట్లు కూడా తెలిపారు. పై అధికారులు ఆదేశిస్తే విచారణకు సిద్ధంగా ఉన్నట్లు వెంకటాపురం తహసిల్దార్ పీపుల్ డైరీ దినపత్రికకు తెలిపారు. కానీ మౌనం వహిస్తున్న ఉన్నతాధికారుల తీరుపై ప్రజల్లో అనుమానాలు ఎక్కువ అవుతున్నాయి. విచారణను ఆలస్యం చేయడంలో ఆంతర్యం ఏమిటో, వారు తీసుకునే చర్యలపై ప్రజల్లో ఉత్కంఠత నెలకొందనే చెప్పాలి.

# చేపలకు గ్లోబల్ గేట్‌వే

(మొదటి పేజీ తరువాయి)

అగ్రస్థానంలో కొనసాగుతోంది. గడిచిన 2025వ సంవత్సరంలో రాష్ట్రంలో రూ.8 వేల కోట్ల విలువైన 4.20 లక్షల టన్నుల మంచినీటి చేపలు, అలాగే రూ.1000 కోట్ల విలువైన 15 వేల టన్నుల మంచినీటి రొయ్యల ఉత్పత్తి రికార్డు స్థాయిలో జరిగింది. అయితే రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న ఈ మంచినీటి చేపల్లో 42 శాతం మాత్రమే స్థానికంగా వినియోగం అవుతుండగా.. కేవలం 6 శాతం మాత్రమే ఇతర రాష్ట్రాలకు, గల్ఫ్ దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. మిగిలిన నిల్వలు సరైన మార్కెటింగ్, రవాణా సౌకర్యాలు లేక నిరుపయోగంగా మారుతున్నాయి. ఈ ఆర్థిక పరమైన గణాంకాలను, అవకాశాలను నిశితంగా పరిశీలించిన కేంద్ర ప్రభుత్వం రెండేళ్ల క్రితమే ఈ అంతర్జాతీయ ఎగుమతుల కేంద్రాన్ని మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టు మొత్తం ఖర్చులో కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులను, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులను భరించనున్నాయి. ఇందుకోసం కోహెడలోని సర్వే నంబరు 167లో గల 13 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం ఎంపిక చేసింది.

ఈ అంతర్జాతీయ కేంద్రం నిర్మాణానికి సంబంధించి చెన్నైకి చెందిన ఒక ప్రముఖ కన్సల్టెన్సీ కంపెనీ సమగ్ర ప్రాజెక్టు నివేదికను రూపొందించింది. వచ్చే 2027 ఆగస్టు నాటికి ఈ కేంద్రం నిర్మాణ పనులన్నింటినీ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ నిర్మాణ బాధ్యతలను రాష్ట్ర వైద్యారోగ్య, మౌలిక సదుపాయాల సంస్థకు ప్రభుత్వం అప్పగించింది. ఇక్కడ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అధునాతన పరిపాలన భవనం, మత్స్యకారుల శిక్షణ కేంద్రం, అతిథి గృహం, హోటల్, అత్యాధునిక శీతల గిడ్డంగులు, చేపల శుద్ధి యూనిట్లు, రవాణా ప్రాంగణాలు, సిబ్బంది నివాస గృహాలను నిర్మిస్తారు.

దీంతో పాటుగా వివిధ సాంకేతిక సంస్థలు, అధునాతన చేపల పరిశోధన కేంద్రాలు, అంతర్జాతీయ ఎగుమతులకు తక్షణ అనుమతులిచ్చే కస్టమ్స్ క్లియరెన్స్ కేంద్రాలు కూడా ఇక్కడే ఒకే ఛత్రం కింద ఏర్పాటు కానున్నాయి. దాదాపు రెండు వేల మందికి పైగా జాతీయ, అంతర్జాతీయ వ్యాపారులు ఒకే చోట క్రయవిక్రయాలు జరిపేలా భారీ హోల్‌సేల్ మార్కెట్‌ను కూడా ఈ ప్రాంగణంలో అందుబాటులోకి తెస్తారు. ఈ ప్రాజెక్టు ద్వారా లోడింగ్, అన్‌లోడింగ్, ప్యాకేజింగ్, ప్రాసెసింగ్ తదితర అనుబంధ విభాగాల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 5 వేల మందికి పైగా స్థానికులకు ఉపాధి లభించనుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# కొరికేశాడు..

(మొదటి పేజీ తరువాయి)

తీర్చాలంటూ సదరు విద్యార్థిని మానసికంగా, శారీరకంగా తీవ్రంగా వేధించాడు. జులై 7న రాత్రి సమయంలో తన గదికి రావాలని ప్రిన్సిపాల్ మార్క్ పోలోనియస్ బలవంతం చేశాడు. గదికి వచ్చిన తర్వాత విద్యార్థి ఎంత బ్రతిమాలినా వినకుండా.. బట్టలు విప్పేసి తాను చెప్పినట్లు చేయాలన్నారు. ప్రిన్సిపాల్ ప్రవర్తనతో తీవ్ర ఇబ్బందికి గురైన సదరు విద్యార్థి.. ఆ వేధింపుల నుంచి తనను తాను రక్షించుకునేందుకు ప్రతిఘటించాడు. ఆత్మరక్షణ ప్రయత్నంలో భాగంగానే నగ్నంగా ఉన్న ప్రిన్సిపాల్ ప్రైవేట్ పార్ట్ భాగాన్ని గట్టిగా కొరికాడు. దీంతో తీవ్ర రక్తస్రావం కావటంతో ప్రిన్సిపాల్ నొప్పి భరించలేక గట్టిగా అరుస్తూ కేకలు వేశాడు.



దీంతో ఏం జరిగిందో తెలియని మిగతా హాస్టల్‌లోని మిగతా విద్యార్థులు ఆ గది వద్దకు చేరుకున్నారు. విద్యార్థులంతా వచ్చి చూసేసరికి ప్రిన్సిపాల్, సదరు బాధితుడు ఇద్దరూ నగ్నంగా కనిపించారు. తోటి విద్యార్థులను చూడటంతో భయపడిపోయిన కీచక ప్రిన్సిపాల్ మార్క్ పోలోనియస్.. వెంటనే బాత్రూమ్‌లోకి వెళ్లి దాక్కున్నాడు. ఆ తర్వాత అక్కడి నుంచి నూలుపోగు లేకుండా నగ్నంగానే కాలేజీ నుంచి పారిపోయాడు. ఈ ఘోరానికి సంబంధించిన నగ్న వీడియోలు ప్రస్తుతం బయటకు రావడంతో స్థానికంగా తీవ్ర దుమారం రేగుతోంది. ఈ ప్రిన్సిపాల్ గతంలోనూ మరికొంతమంది విద్యార్థులపై ఇలాగే లైంగిక అఘాయిత్యాలకు, వేధింపులకు పాల్పడినట్లు తోటి విద్యార్థులు ఆరోపిస్తున్నారు.

# 'లవ్' పోస్టర్స్

(మొదటి పేజీ తరువాయి)

భావించారు. అయితే వీరి ప్రేమ వ్యవహారం యువతి కుటుంబ సభ్యులకు నచ్చలేదు. యువతి కుటుంబ సభ్యులు వీరి ప్రేమను అంగీకరించకపోగా.. తంగళ్లపల్లికి చెందిన వేరే యువకుడితే ఆమెకు పెళ్లి చేసేందుకు నిశ్చయించారు. ఈ క్రమంలో పెళ్లికి సంబంధించిన మహూర్తాలు కూడా కుదిర్చి.. పెళ్లి పనుల్లో బిజీ అయ్యారు.'

ఈ నేపథ్యంలో తమ ప్రేమ విషయం అమ్మాయి ఇంట్లో చెప్పినా వినకుండా, ఇష్టం లేకపోయినా బలవంతంగా ఒప్పించి ఈ పెళ్లి చేస్తున్నారని ప్రియుడు తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. కేవలం 16 తులాల బంగారం కోసమే తంగళ్లపల్లికి చెందిన మరో యువకుడు ఆ అమ్మాయిని బలవంతంగా పెళ్లి చేసుకుంటున్నాడంటూ సదరు ప్రియుడు ఆరోపించాడు. ఎలాగైనా తన ప్రేమను కాపాడుకోవాలనే ఉద్దేశంతో.. తాను ఆ అమ్మాయితో దిగిన ఫోటోను, అలాగే పెళ్లి చేసుకోబోయే తంగళ్లపల్లి అబ్బాయి ఫోటోను కలిపి వాల్ పోస్టర్లు సిద్ధం చేశాడు. అందులో వరుడు, అతని తండ్రి పేరు, ఫోన్ నెంబర్లతో సహా పూర్తి వివరాలను ముద్రించాడు.

అర్ధరాత్రి వేళ కారులో తంగళ్లపల్లి ప్రధాన కూడళ్లు, వీధులు, గోడలపై ఈ వాల్ పోస్టర్లను స్వయంగా అతికించాడు. ఉదయం నిద్రలేచిన గ్రామస్థులు గోడలపై వెలిసిన ఈ వాల్ పోస్టర్లను చూసి ఒక్కసారిగా షాకయ్యారు. యువకుడు కారులో వచ్చి ఫ్లెక్సీలు అతికిస్తున్న దృశ్యాలన్నీ పరిసరాల్లోని సీసీ కెమెరాల్లో స్పష్టంగా రికార్డయ్యాయి. ఈ వినూత్న నిరసన ఘటన ఇప్పుడు స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ వినూత్న నిరసన ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు, ఇరు కుటుంబాల సభ్యులు అసలేం జరిగిందనే కోణంలో విచారిస్తున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.





# దశలవారీగా రోడ్డుపైకి....

- రోడ్డెక్కిన మరో 118 ఎలక్ట్రిక్ బస్సులు
- ఆ బస్సులకు భద్రతా తనిఖీలు...

**పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ :** బ్యాటరీ భద్రతా లోపాలు, అగ్నిప్రమాదాల ఆందోళనల నేపథ్యంలో దాదాపు వారం రోజుల పాటు నిలిచిపోయిన జేబీఎం ఎలక్ట్రిక్ బస్సు సర్వీసులను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్‌ఆర్టీసీ) విడతల వారీగా పునరుద్ధరిస్తోంది. ఇందులో భాగంగానే బుధవారం నాడు ఒకేసారి మరో 118 జేబీఎం ఎలక్ట్రిక్ బస్సులకు ఆర్టీసీ సాంకేతిక విభాగం ఫిట్‌నెస్ క్లియరెన్స్ ఇచ్చింది. సుదీర్ఘమైన, అత్యంత కఠినమైన సాంకేతిక, భద్రతా తనిఖీల తర్వాత ఈ 118 బస్సులు వంద శాతం సురక్షితమైనవిగా నిర్ధారించినట్లు ఆర్టీసీ ఉన్నతాధికారులు వెల్లడించారు.

తెలంగాణవ్యాప్తంగా టీజీఎస్‌ఆర్టీసీ ప్రస్తుతం మొత్తం 500 జేబీఎం ఎలక్ట్రిక్ బస్సులను విభిన్న రూట్లలో నడుపుతోంది. గత కొన్ని రోజులుగా బ్యాటరీల వల్ల మంటలు చెలరేగుతున్న ఉదంతాలను సీరియస్‌గా తీసుకున్న సంస్థ.. జూలై 2వ తేదీన ముందుజాగ్రత్త చర్యగా అన్ని జేబీఎం బస్సుల సర్వీసులను తాత్కాలికంగా సస్పెండ్ చేసింది. అనంతరం ప్రత్యేక కార్యాచరణ ద్వారా బస్సుల తనిఖీలను ప్రారంభించింది. మొదటి విడతలో భాగంగా ఇప్పటికే 150 బస్సులను రోడ్డెక్కించగా.. తాజాగా బుధవారం క్లియర్ అయిన 118 బస్సులతో కలిపి ఇప్పటి వరకు మొత్తం 268 సర్వీసులు మళ్లీ ప్రయాణికులకు అందుబాటులోకి వచ్చాయి. మిగిలిన బస్సులను కూడా రాబోయే రెండు మూడు రోజుల్లో తనిఖీలు పూర్తి చేసి రోడ్డెక్కిస్తామని అధికారులు స్పష్టం చేశారు.

**చైనా నిపుణులతో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నిఘా..**

ఆర్టీసీ ప్రయాణికుల భద్రత విషయంలో ఎక్కడా రాజీ పడటం లేదు. ప్రతీ బస్సును వ్యక్తిగతంగా తనిఖీ చేసి, అవి నడపడానికి పూర్తిగా సురక్షితం అని సర్టిఫికేట్ ఇస్తేనే డిపోల నుంచి బయటకు పంపిస్తున్నారు. ఇందుకోసం హైదరాబాద్‌లోని బస్ భవన్ వేదికగా ఒక ప్రత్యేక 'కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్'ను ఏర్పాటు చేశారు. ఈ సెంటర్‌లో టీజీఎస్‌ఆర్టీసీ సాంకేతిక బృందం, జేబీఎం సంస్థకు చెందిన సీనియర్ ఇంజినీర్లతో పాటు నేరుగా చైనా నుంచి వచ్చిన బ్యాటరీ నిపుణులు కూడా పాల్గొన్నారు. ఈ ముగ్గురి సంయుక్త పర్యవేక్షణలో బ్యాటరీ లైఫ్, హీట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, వైరింగ్ వంటి ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించిన అనంతరమే ఫిట్‌నెస్ సర్టిఫికేషన్ జారీ చేస్తున్నారు.

# భగ్గుమన్న వర్గపోరు...

- అర్వపల్లిలో కాంగ్రెస్ శ్రేణుల మధ్య గొడవ
- రాళ్లు, కర్రలతో దాడులు చేసుకున్న వైనం
- ఎంపీ చామల, ఎమ్మెల్యే సామేల్ వర్గీయుల బాహాబాహీ
- అడ్డుకునేందుకు వెళ్లిన పోలీసులకూ గాయాలు

**పీపుల్స్‌డైరీ-అర్వపల్లి(సూర్యాపేట) :** సూర్యాపేట జిల్లా అర్వపల్లి మండల కేంద్రం.. అధికార కాంగ్రెస్ పార్టీ అంతర్గత వర్గవిభేదాలతో ఒక్కసారిగా రణరంగంగా మారింది. తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో స్థానిక శాసనసభ్యుడు మందుల సామేల్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి వర్గాల మధ్య తీవ్రస్థాయిలో ఘర్షణ రేగింది. ఇరువర్గాలు కర్రలు, రాళ్లతో పరస్పరం దాడులకు తెగబడ్డారు. అయితే స్థానికుల సమాచారంతో హుటాహుటిన రంగంలోకి దిగిన పోలీసులు.. వీరిని అడ్డుకోబోయారు. లాఠీఛార్జ్ కూడా చేశారు. కానీ దురదృష్టవశాత్తు ఈ ఘటనలో పలువురు నేతలతో పాటు పోలీసులకు సైతం గాయాలు అయ్యాయి.

ఇటీవల నిర్వహించిన తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ మండల అధ్యక్ష ఎన్నికలే ఈ వివాదానికి ప్రధాన కారణం అని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ ఏకపక్షంగా, తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఈ ఎన్నికలను పూర్తి చేశారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి వర్గీయులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన ఈ ఎన్నికలను తక్షణమే రద్దు చేయాలనే డిమాండ్‌తో ఎంపీ చామల అనుచరులు, స్థానిక నాయకులు హైదరాబాద్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయం 'గాంధీ భవన్'కు భారీ కాన్వాయ్‌తో బయలుదేరారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మందుల సామేల్ అనుచరులు అర్వపల్లి మండల కేంద్రంలోనే రోడ్డుపైకి వచ్చి ఎంపీ వర్గీయుల వాహనాలను అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య తొలుత తీవ్రస్థాయిలో వాగ్వాదం చోటుచేసుకుంది.

మాట మాట పెరగడంతో తీవ్ర ఆగ్రహానికి గురైన ఎమ్మెల్యే సామేల్ అనుచరులు.. ఎంపీ చామల, రాంరెడ్డి దామోదర్ రెడ్డి వర్గీయులపై రాళ్లు, కర్రలతో మూకుమ్మడి దాడికి దిగారు. దీనికి ప్రతిగా అవతలి వర్గం వారు కూడా తిరగబడటంతో అర్వపల్లి జంక్షన్ కాస్తా దాడులతో అట్టుడికిపోయింది. ఇరువర్గాలు విచక్షణా రహితంగా రాళ్లు రువ్వుకోవడంతో అక్కడ పార్క్ చేసి ఉన్న, అలాగే కాన్వాయ్‌లో ఉన్న పదుల సంఖ్యలో కార్లు, ఇతర వాహనాల అద్దాలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. ఈ రాళ్ల వర్షం, కర్రల దాడుల కారణంగా ఇరుపక్షాలకు చెందిన పలువురు కీలక నాయకులు, కార్యకర్తలు తీవ్రంగా గాయపడి రక్తసిక్తమయ్యారు.



పీపుల్స్ డైరీ
వరంగల్
గురువారం, 9 జూలై 2026
సంపుటి : 18, సంచిక : 123


# ప్రజానాయకుడు వైఎస్సార్‌కు మేడ్చల్‌లో ఘన శ్రద్ధాంజలి



**మేడ్చల్, జూలై 8(పీపుల్స్ డైరీ):-** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రజానాయకుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. మేడ్చల్ సర్కిల్ పరిధిలోని చెక్‌పోస్ట్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, డాక్టర్ వైఎస్సార్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత అని కొనియాడారు. ఆయన పాలనలో అమలైన ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలు లక్షలాది మంది జీవితాల్లో వెలుగులు నింపాయని పేర్కొ న్నారు. ప్రస్తుతం ప్రభుత్వ సంక్షేమ విధానాలు కూడా వైఎస్సార్ చూపిన దిశలోనే కొనసాగుతున్నాయని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ప్రజాస్వామిక విలువలు, సంక్షేమ పాలనను కొనసాగిస్తూ ప్రజల సేవకు అంకితభా వంతో పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డివిజన్ 297 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నడికొప్పు నాగరాజు (చాపరాజు) ముదిరాజ్, 298 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొయ్యపల్లి మల్లేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు చీర్ల రమేష్ కురుమ, జాకట దేవరాజ్, కౌడే మహేష్ కురుమ, పెంజర్ల స్వామి యాదవ్, వీరమల్ల శ్రావణ్ కుమార్ గుప్తా, బత్తుల మధుకర్ యాదవ్, మేడ్చల్ సొసైటీ డైరెక్టర్ వెంకట్ రాంరెడ్డి, మాజీ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఉదండపురం సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లవంగు రాకేష్ వంజరి, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలను అప్రమత్తం చేసేందుకే కార్డెన్ సెర్చ్

**సి ఐ కరుణాకర్ రావు**

**రేగొండ ( గోరికోతపల్లి ) జూలై 08 పీపుల్స్ డైరీ :** సమాజంలో నానాటికి పెరిగిపోతున్న నేరాల నియంత్రణలో భాగంగా ప్రజలు అప్రమత్తం చేసేందుకు గ్రామాలల్లో కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు సీఐ కరుణాకర్ రావు పేర్కొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోరి కొత్తపల్లి మండలం జగ్గయ్య పేట గ్రామంలో బుధవారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు ఎస్సై త్రిలోక్ నాథ్ ఆధ్వర్యంలో పోలీసు బృందాలు గ్రామంలో తనిఖీలను నిర్వహించారు. ఈ తనిఖీలో బైకులు, ఆటోలను తనిఖీ చేసి సరైన పత్రాలు లేని, నంబర్ ప్లేట్లు లేని వాహనాలకు జరిమానా విధించారు. గుడుంబ తయారీకి ఉపయోగించే 400 ల లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు..ఈ సందర్భంగా సిఐ గ్రామ ప్రజలకు సీసీ కెమెరాల ఆవశ్యకత, సైబర్ క్రైం, గ్రామాల్లోకి వచ్చే అనుమానిత వ్యక్తుల విషయంలో అవగాహన



కల్పించారు. సైబర్ క్రైమ్ బాధితులు 1930 టోల్ ఫ్రీ నెంబర్‌ను WWW.cybercrime.gov.in వెబ్ సైట్ వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలు ఐక్యమత్యంగా ఉంటూ శాంతియుతంగా మెలగాలని, అప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. అలాగే గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వాటి వినియోగం , రవాణా లేదా విక్రయం చట్టరీత్య నేరమన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అపరిచితులు పోన్ కాల్స్ ,ఓ టి పి ,బ్యాంక్ వివరాలు, ఏ టి యం,పిన్ యు పి ఐ పిన్ నంబర్లను ఎవరికి వెల్లడించవద్దని సూచించారు. ఆన్ లైన్ మోసాలకు గురైన వెంటనే 1930 నంబర్ లేదా సమీప పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలన్నారు. ప్రజల సహకారంతో జిల్లాలో శాంతి భద్రతలు పరిరక్షించడం నేరాల నియంత్రణ అక్రమ కార్యకలాపాల నిర్మూలనకు ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని సీఐ కరుణాకర్ రావు తెలిపారు..

# కోల్ మైన్స్ ఆఫీసర్స్ ధర్నాకు బీజేపీ సంపూర్ణ మద్దతు

- రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం తెలిపిన చందుపట్ల కీర్తి రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఏడు నూతుల నిశిధర్ రెడ్డి

**భూపాలపల్లి, జూలై 8:పీపుల్స్ డైరీ :**భూపాలపల్లి ఏరియా కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సింగరేణి అధికారుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిశిధర్ రెడ్డి హాజరై సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా కీర్తి రెడ్డి, మాట్లాడుతూ, సింగరేణి సంస్థ అభివృద్ధిలో అధికారులు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ వారి న్యాయమైన డిమాండ్లు చాలా కాలంగా పెండింగ్‌లో ఉండటం విచారకరమన్నారు. అధికారులకు రావాల్సిన పి ఆర్ పి బకాయిలను వెంటనే చెల్లించడంతో పాటు, వేజ్ రివిజన్‌ను తక్షణమే అమలు చేయాలని, జీతాల అప్‌గ్రేడేషన్‌కు సంబంధించిన అన్ని పెండింగ్ సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని సింగరేణి యాజ




మాన్యాన్ని డిమాండ్ చేశారు. సంస్థ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న అధికారుల పట్ల యాజమాన్యం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, వారి న్యాయమైన డిమాండ్లపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. అధికారుల ఉద్యమం పూర్తిగా న్యాయబద్ధమైనదని, వారి హక్కుల సాధన కోసం భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం కార్మికులు, ఉద్యోగుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ, సింగరేణి అధికారుల సమస్యల పరిష్కారంలో కూడా యాజమాన్యం సానుకూలంగా స్పందించాలని కోరారు. అధికారుల న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు బీజేపీ పూర్తి మద్దతు కొనసాగు తుందని స్పష్టం చేశారు. అనంతరం రిలే నిరాహార దీక్షలో పాల్గొంటున్న అధికారులను పరామర్శించి, వారి డిమాండ్లు త్వరితగతిన పరిష్కరించాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరుతూ సంఘీ భావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరో వార్డు కౌన్సిలర్ ఎరుకల రేణుక గణపతి, బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు అప్పని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సుజేందర్ ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు దేశెట్టి గోపాల్ రాష్ట్ర నాయకులు బట్టు రవి, జిల్లా ఉపాధ్యక్షులు సామల మధు-సూదన్ రెడ్డి, అర్బన్ అధ్యక్షులు గీస సంపత్ నాయకులు రామ్ రెడ్డి, శ్రీనివాస్, కొమరన్న, ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లిలో ఘనంగా డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

- నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు యాదవ్

**సింగరేణి (కారేపల్లి) జూలై 8 (పీపుల్స్ డైరీ):** కారేపల్లిలో దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, సినిమా హాల్ సెంటర్లో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇమ్మడి తిరుపతిరావు మాట్లాడుతూ, డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రజా సంక్షేమానికి మారుపేరుగా నిలిచారని, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపాయని అన్నారు. ప్రజల కోసం నిరంతరం శ్రమించిన మహానేతగా వైఎస్సార్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు.రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం కూడా డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి చూపిన సంక్షేమ బాటలోనే ముందుకు సాగుతోందని, అహర్నిశలు ప్రజల కోసం పనిచేస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు.డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలు ఎన్నటికీ మరువలేనివని ఇమ్మడి తిరుపతిరావు కొనియాడారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ హనుమం తరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లెల నాగేశ్వరరావు, సంతోష్ నాయక్, మద్దె బోయిన మల్లేష్ యాదవ్, తొగర శ్రీను, మేకల



సరిత, ఆవుల సాగర్, కేతిమల సుధాకర్, రావుల వెంకీ, జక్కుల జస్వంత్, జంగా వరుణ్, రవి, సోమందుల వెంకటేశ్వర్లు, రిక్షా సాంబ, గుండెబోయిన వినోద్ మహబూబ్ పాషా, కిషోర్, రవి, నరేష్, శ్రీకాంత్ అభిమానులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నడిరోడ్డుపై క్రికెట్, కబడ్డీ ఆడి వినూత్న నిరసన తెలిపిన బీఆర్ఎస్ నాయకులు

- రహదారి నిర్మాణం పూర్తయినా తొలగించని కరెంట్ పోల్స్‌తో ప్రమాదాల ముప్పు...

**భూపాలపల్లి 08 పీపుల్స్ డైరీ :** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రాంనగర్‌లో భూపాలపల్లి--జంగేడు ప్రధాన రహదారి నిర్మాణం పూర్తై నెలలు గడుస్తున్నప్పటికీ, రహదారి మధ్యలో మరియు పక్కన ఉన్న కరెంట్ పోల్స్‌ను సంబంధిత అధికారులు ఇప్పటివరకు తొలగించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మాడ హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో రహదారి పైనే క్రికెట్, కబడ్డీ ఆడి వినూత్న రీతిలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రహదారి విస్తరణ పూర్తయిన తర్వాత కూడా కరెంట్ పోల్స్‌ను తొలగించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిలో కరెంట్ పోల్స్



కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందని, ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని, విద్యుత్ శాఖ మరియు సంబంధిత మున్సిపల్ కమిషనర్ మరియు అధికారులు తక్షణమే స్పందించి కరెంట్ పోల్స్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మరింత ఉధృతంగా ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్, బి ఆర్ ఎస్ వై, బి ఆర్ ఎస్ వి నాయకులు దుండ్రా కుమార్ యాదవ్ , చీకటి గణేష్ , పెరటి అభిలాష్ రెడ్డి , బెజ్జల వంశీ ,పూసల యుగేంద్ర చారి , అంగోత్ తిరుపతి నాయక్ , అకుదారి మనోహర్ , సందీప్ గౌడ్ , జోరు రాజ్కుమార్ ముదిరాజ్ , ఆదిత్య , భూక్యా హరీష్ నాయక్ , ఓనపాకల వంశీ , పవన్ , బాలు , వినయ్ పటేల్ తదితరులు పాల్గన్నారు...

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**పేద ప్రజల సంక్షేమమే లక్ష్యం: కౌన్సిలర్ నీరుగంటి శ్రీలత రమేష్ యాదవ్**

**మేడ్చల్,జూలై 8(పీపుల్స్ డైరీ):** పేద ప్రజల సంక్షేమమే తమ ధ్యేయమని ఎల్లంపేట్ మున్సిపల్ కౌన్సిలర్ నీరుగంటి శ్రీలత రమేష్ యాదవ్ అన్నారు. మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి చొరవతో గ్రామానికి చెందిన రాజుకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) నుంచి మంజూరైన రూ.28,000 విలువైన చెక్కును బుధవారం లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రీలత రమేష్ యాదవ్ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో అండగా నిలుస్తోందన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ అండగా ఉంటూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు రాజు చెక్కును స్వీకరించి ఎమ్మెల్యే మల్లారెడ్డి, కౌన్సిలర్ శ్రీలత రమేష్ యాదవ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# దివంగత ముఖ్యమంత్రి డా: వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**కమలాపూర్ జులై 8 (పీపుల్స్ డైరీ) :** కమలాపూర్ మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమాన్ని డిసిసి ప్రధాన కార్యదర్శి మాట్ల రమేష్ ఆధ్వర్యంలో, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించనైనది. అలాగే మండల రజక సంఘం ఆధ్వర్యంలో, భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం భూస్వాములపై పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహా నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమాన్ని ,నిర్వహించఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్. తౌటం ఝాన్సీ రవీందర్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాలసాని రమేష్ గౌడ్, డాక్టర్ మౌటం కుమారస్వామి సర్పంచ్ వాసాల శ్రీనివాస్,, ఉపసర్పంచ్ పుల్ల శ్రీనివాస్,, తడక శ్రీకాంత్, పోడేటి బిక్షపతి, డైరెక్టర్ జనగాని శివకృష్ణ కిన్నెర కృష్ణమూర్తి నాంపల్లి ప్రభాకర్ కెత్త రవి కొండపాక మనీష్, పెరుమాండ్ల పరుశు రాములు, ఆకునూరి సాంబయ్య జన్ను వేణు ,బాలపురి కనక రత్నం, వైనాల సాంబయ్య, గాలిబ్ నవీన్, చేరాల రోహిత్, ఆడెపు శ్రీకాంత్, జన్ను బిక్షపతి మాట్ల కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు లంపి స్కిన్ వ్యాధి నివారణ టీకాలు



**భీమదేవరపల్లి జూలై 8 (పీపుల్స్ డైరీ ) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముత్తారం గ్రామంలో బుధవారం మండల పశువైద్యాధికారి డాక్టర్ రోజారాణి ఆధ్వర్యంలో పశువులకు ఉచిత లంపి స్కిన్ డిసీజ్ (ముద్ద చర్మ వ్యాధి) నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ ఇంచార్జ్ సర్పంచ్ మాట్ల హరికుమార్ ప్రారంభించారు. పశువుల్లో లంపి స్కిన్ వ్యాధి ప్రబలకుండా ఉండేందుకు పాడి ఆవులు, ఎద్దులు, లేగదూడలకు ఉచితంగా టీకాలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రోజారాణి మాట్లాడుతూ, లంపి స్కిన్ డిసీజ్ వ్యాధి నివారణకు ప్రతి పశువుకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని, వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప పశు వైద్య కేంద్రాన్ని సంప్రదించాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో పశువైద్య శాఖ సిబ్బంది రవళి, సుధీర్, రాజయ్య, సురేందర్, రవీందర్ నాయక్‌తో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# సింగాపూర్ గ్రామంలో ఘనంగా ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ



**హుజూరాబాద్, జూలై 8 (పీపుల్స్ డైరీ) :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, ఎమ్మార్పీఎస్ ఆవిర్భావానికి 32 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా హుజూరాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలో బుధవారం ఎమ్మార్పీఎస్ జెండాను ఘనంగా ఆవిష్కరించారు.గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఎలకపల్లి సునీల్ మాదిగ జెండాను ఆవిష్కరించగా, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సింగాపూర్ గ్రామ సర్పంచ్ కలవల సంపత్ కుమార్ మాట్లాడుతూ, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మూడు దశాబ్దాలుగా మాదిగలు, ఉపకులాల హక్కులు, సామాజిక న్యాయం కోసం నిరంతర పోరాటం చేసి విజయాలు సాధించారని అన్నారు. షెడ్యూల్డ్ కులాల ప్రజలందరికీ సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఎమ్మార్పీఎస్ ఉద్యమం కొనసాగుతోందని పేర్కొన్నారు. అనంతరం నాయకులు పాల్గొన్న వారందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రుద్రారపు రామచంద్రం, మారేపల్లి శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్, ఎంఈఎఫ్ జిల్లా కార్యదర్శి డాక్టర్ తడికమల్ల శేఖర్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మొలుగూరి అశోక్, గ్రామ నాయకులు రామగిరి రాజు, ఈరెల్లి సమ్మయ్య, ఈరెల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పీపుల్స్ డైరీ
వరంగల్
గురువారం, 9 జూలై 2026
సంపుటి : 18, సంచిక : 123


# కేసీ క్యాంపులో ఘనంగా వనమహోత్సవం నిర్వహణ



**హుజూరాబాద్, జూలై 8 (పీపుల్స్ డైరీ):** "ఒక మొక్క నాటితే ఒక ప్రాణాన్ని కాపాడినట్లే -- నేటి మొక్క రేపటి జీవన భరోసా" అనే సందేశంతో హుజూరాబాద్ మున్సిపల్ ఆధ్వర్యంలో కేసీ క్యాంపులో బుధవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి రొంటాల సుహాసిని మనోజ్ రావు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిషన్, ఏసీపీ మాధవి, సీఐ కరుణాకర్, అటవీ శాఖ అధికారి శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, వార్డు అధికారులు, హరితహారం సిబ్బంది, మెప్మా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొని మొక్కలు నాటారు.

# జమ్మికుంట రూరల్ సీఐ పులి వెంకటేష్ జన్మదిన వేడుకలు

**బీసీ జేఏసీ సాగర్ ఆధ్వర్యంలో సీఐ పులి వెంకటేష్ కు ఘన సన్మానం.**



**జమ్మికుంట.జూలై 08, పీపుల్స్ డైరీ :** జమ్మికుంట రూరల్ సీఐ పులి వెంకటేష్ జన్మదిన సందర్భంగా హుజురాబాద్ బీసీ జేఏసీ నాయకులు ఇప్పకాయల సాగర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా హుజురాబాద్ బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ, చట్టానికి ప్రతినిధిగా తన వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తూ సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయాన్ని అందిస్తూ, తన వృత్తికి వన్నె తీసుకొని రావాలని కోరినారు. అదే విధంగా సమాజంలోని ముఖ్యంగా బడుగు బలహీన అట్టడుగు వర్గాల ప్రజలకు తన సేవలు అందుబాటులో ఉండునట్లు విధిని నిర్వహిస్తూ అన్ని వర్గాల ప్రజలందరి ఆదరాభిమానాన్ని చురగొని రాష్ట్రంలోనే ఒక ఉన్నత పోలీస్ అధికారిగా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ జేఏసీ అధ్యక్షులు సందేల వెంకన్న, ప్రధాన కార్యదర్శి చిలుక మారి శ్రీనివాస్, కొలిపాక క్రాంతి కుమార్ తదితరులు పాల్గొని మంచి అధికారిగా పేరు పొందాలని కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగినది.

# ఘనంగా వైఎస్.రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**కోహెడ జులై 8 (పీపుల్స్ డైరీ) :** కోహెడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో స్వర్గీయ దివంగత ముఖ్యమంత్రి, ప్రజా నాయకుడు డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి 77వ, జయంతి సందర్భంగా కోహెడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శెట్టి సుధాకర్ పార్టీ నాయకులతో కలిసి వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ వైఎస్సార్ ప్రజల సంక్షేమాన్ని జీవిత లక్ష్యంగా తీసుకుని రైతులు, పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి పోయారని అన్నారు. ప్రజాసేవకు ఆయన చూపిన అంకితభావం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. అనంతరం ఆయన సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలోప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఏటీసీ సెంటర్ భూమి పూజకు ఏర్పాట్లు ముమ్మరం



**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) జులై 8 :** హుస్నాబాద్ మండలంలోని తోటపల్లి రెవెన్యూ శివారు, గాంధీనగర్ గ్రామపంచాయతీ పరిధిలో నిర్మించనున్న ఏటీసీ (టూజ) సెంటర్ భూమి పూజ కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు ఏర్పాట్లు వేగవంతం చేశారు. ఈ నెల 10వ తేదీన రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, గడ్డం వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో నిర్మాణ స్థలాన్ని చదును చేసే పనులను కాంట్రాక్టర్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ ఏర్పాట్లను ఏటీసీ సెంటర్ ప్రిన్సిపల్, కాంట్రాక్టర్ సైట్ ఇంజనీర్, గాంధీనగర్ సర్పంచ్ పోలు సంపత్, హుస్నాబాద్ ఏఎంసీ వైస్ చైర్మన్ బంక చందు తదితరులు పరిశీలించి పనులు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమానికి అన్ని పూర్తి చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయి.

# ఎవరు ఎన్ని దుష్ప్రచారాలు చేసిన ప్రజా సంక్షేమ మే ప్రభుత్వ ముఖ్య ధ్యేయం

- రైతు భరోసా నిధుల విడుదల తో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి మరియు టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ కి పాలాభిషేకం



**ఆళ్ళపల్లి జులై 8(పీపుల్స్ డైరీ):** ఆళ్ళపల్లి మండలంలో పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీసీసీ అధ్యక్షులు తోట దేవి ప్రసన్న ఆదేశాల మేరకు నూతన కాంగ్రెస్ పార్టీ ఆళ్ళపల్లి మండల అధ్యక్షులు వాసం శ్రీకాంత్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రైతులకు సకాలంలో ఎకరాకు రు. 6000/- చొప్పున 9రోజుల్లో 9000. కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు విడుదల చేసి కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని ఇది ప్రజా ప్రభుత్వం అని నిరూపించుకునందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి మరియు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ వాసం శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని ఎవరు ఎన్ని దుష్ప్రచారాలు చేసిన ప్రజా సంక్షేమ మే ప్రభుత్వ ముఖ్య ధ్యేయం అని పేర్కొన్నారు అలాగే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత ఇబ్బంది గా ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతు కళ్ళలో ఆనందం నింపాలనేది ప్రభుత్వ లక్ష్యం అని అలాగే హామీలో లేనటు వంటి పథకాలు కూడా ఏర్పాటు చేసి ప్రజా సంక్షేమం కోసం పాటు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఆళ్ళపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ వాసం సుష్మిత మండల సీనియర్ నాయకులు వీణ అతహర్ తులం ముత్తిలింగం షాఖ పర్వీన్ వళ్ళలా నాగం మధు యూత్ అధ్యక్షులు వాసం శ్రీనాథ్ రాజ సెల్ అధ్యక్షులు ఇనుముల ఇందుకుమార్ వార్డు సభ్యులు బూరుగడ్డ కృష్ణ అతహార్ అఖిల్ నవీన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విధులకు ఆటంకం కల్పించి బైక్ దోచుకున్న ముగ్గురు అరెస్ట్

- జమ్మికుంట లో ఇసుక మాఫియా హల్చల్.
- జమ్మికుంట పోలీసుల చాకచక్యం..
- అపహరించిన బైక్‌తో పాటు నేరానికి ఉపయోగించిన రెండు వాహనాలు స్వాధీనం



**జమ్మికుంట, జూలై 08పీపుల్స్ డైరీ :** అక్రమ ఇసుక రవాణాను అరికట్టే క్రమంలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి ఆటంకం కల్పించి, ఓ వ్యక్తిపై దాడి చేసి అతని మోటార్ సైకిల్‌ను బలవంతంగా అపహరించిన ఘటనలో జమ్మికుంట పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. అపహరించిన మోటార్ సైకిల్‌తో పాటు నేరానికి ఉపయోగించిన రెండు ద్విచక్ర వాహనాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. జిల్లా పోలీసు అధికారుల ఆదేశాల మేరకు జమ్మికుంట పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు కొరపల్లి గ్రామ సమీపంలో ప్రత్యేక చెక్‌పోస్ట్ ఏర్పాటు చేసి పోలీసులు విధులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న కొందరు వ్యక్తులు తమ కార్యకలాపాలకు ఆటంకం కలుగుతోందనే ఉద్దేశంతో జూలై 6 రాత్రి చెక్‌పోస్ట్ వద్దకు చేరుకుని విధుల్లో ఉన్న హోంగార్డు, ఏఆర్ కానిస్టేబుల్‌తో గొడవకు దిగినట్లు దర్యాప్తులో తేలింది. అదే సమయంలో అక్కడ జరుగుతున్న ఘటనను వీడియో తీస్తున్న దొగ్గల రాజు అనే వ్యక్తిని లక్ష్యంగా చేసుకున్న నిందితులు అతడిని వెంబడించి వెంకటేశ్వర్లపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో అడ్డగించి దాడి చేశారు. అనంతరం అతని వద్ద ఉన్న మోటార్ సైకిల్‌ను బలవంతంగా లాక్కొని పరారయ్యారు. తర్వాత ఆ వాహనాన్ని విలాసాగర్ గ్రామ శివారులోని ఎస్టీ కాలనీ సమీపంలోని పొదల్లో వదిలివేసినట్లు విచారణలో వెల్లడైంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన జమ్మికుంట పోలీసులు ప్రత్యేక దర్యాప్తు చేపట్టారు. జూలై 7 ఉదయం జమ్మికుంట--కొరపల్లి రోడ్డులోని సైదాబాద్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా పారిపోవడానికి ప్రయత్నించిన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో వారు నేరాన్ని అంగీకరించారు.

**అరెస్టైన నిందితులు:**

రాచపల్లి ప్రశాంత్ (27), విలాసాగర్ గ్రామం రాచపల్లి సమ్మయ్య (58), విలాసాగర్ గ్రామం రాచపల్లి రాజు (41), విలాసాగర్ గ్రామం నిందితుల సమాచారం మేరకు అపహరించబడిన మోటార్ సైకిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే నేరానికి ఉపయోగించిన పల్సర్ 150 సీసీ మోటార్ సైకిల్ (రిజిస్ట్రేషన్ నం. టీజీ-02-ఏ-5079), హీరో స్ప్లెండర్ ప్లస్ మోటార్ సైకిళ్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో పరారీలో ఉన్న ఇతర నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు. నేరాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, అరెస్టైన నిందితులపై రౌడీ షీట్ తెరిచే ప్రక్రియ కూడా చేపడతామని జిల్లా పోలీసులు హెచ్చరించారు.

# మాలపల్లిలో అభివృద్ధి పనుల, ఓటరు హక్కుల పరిరక్షణపై అవగాహన



**సురేష్ హుస్నాబాద్ ఎంపీడీవో**

**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) జులై 5 :** హుస్నాబాద్, జూలై 8: హుస్నాబాద్ మండలంలోని మాలపల్లి గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఎంపీడీవో సురేష్ పరిశీలించారు. అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో పాల్గొని సిబ్బందితో సమావేశమయ్యారు. ప్రతి అర్హత ఓటర్ ఓటు హక్కు కల్పించే బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని, ఓటరు జాబితా ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా చిన్నపిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, సీసీ రోడ్లు, నర్సరీ, పల్లె ప్రకృతి వనం, ఓపెన్ జిమ్, డంపింగ్ షెడ్‌లను పరిశీలించారు. అలాగే నూతనంగా నిర్మించనున్న న్యాక్ సెంటర్ కోసం ప్రతిపా దించిన స్థలాన్ని సందర్శించి అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెన్న స్వర్ణలత, హుస్నాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెన్న రాజు, ఉపసర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు బొమ్మగాని రాజ్‌కుమార్ గౌడ్, గ్రామ కార్యదర్శి దివ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మామిడి తిరుపతి, కాంగ్రెస్ నాయకులు భూక్య రమేష్ నాయక్, హనుమండ్ల శ్రీకాంత్ రెడ్డి, బి ఎల్ ఓ సరోజన, బి ఎల్ ఎ వెన్న మల్లికార్జున్, ఈజీఎస్ మేట్లు వెన్న శ్రీమతి, బత్తుల రాణి, గ్రామస్తులు పాల్గొన్నారు.



# బాలికలపై అత్యాచారాలు చేసిన వ్యక్తులను తక్షణమే ఉరితీయాలి

- రాజస్థాన్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో బాలికలపై అత్యాచారాలు చేసిన వ్యక్తులను తక్షణమే ఉరితీయాలి
- తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్



**భీమదేవరపల్లి జూలై 8 (పీపుల్స్ డైరీ ):** రాజస్థాన్ లో 13 ఏళ్ల బాలిక పైన 30 మంది అత్యాచారం చేసిన దుండగులను తక్షణమే ఉరితీయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ డిమాండ్ చేశారు. భారతదేశవ్యాప్తంగా ఏదో ఒక రాష్ట్రం లో వివిధ ప్రాంతాలలో మహిళలపై, బాలికల పైన హత్యలు ,హత్యాచారాలు ,మానభంగాలు మర్డర్లు చేయడం జరుగుతుంది. మొన్నటి రోజు రాజస్థాన్లో 13 ఏళ్ల బాలిక పాఠశాల నుండి ఇంటికి వెళ్లే ఒక ఆటో ఎక్కింది సాయంత్రం అయిన సరే ఇంటికి రాకపోవడంతో అమ్మాయి తల్లిదండ్రులు బంధువుల ఇండ్లకు ఇంటి దగ్గర ఉన్న వారికి కుటుంబ సభ్యులను సమాచారం అడిగి తెలుసుకున్నారు వారి దగ్గరికి వెళ్ళలేదని తెలియడంతో పోలీస్ స్టేషన్ కు వెళ్లి కేసు పెట్టడం జరిగింది పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు అనుమానంతో వివరాలు సేకరించారు పక్కా ప్రణాళిక ప్రకారం అమ్మాయిని ఎక్కించుకున్న యజమాని హోటల్ వరకు తీసుకెళ్లి అక్కడ ఒక అతనికి అప్పజెప్పడం జరిగింది తరువాత అతను వ్యక్తులకు అప్పగించిన తర్వాత ఆ హోటల్ నుండి తిప్పుతూ లైంగిక దాడి చేసి అత్యాచారం చేయడం జరిగింది ఆ బాలికకు మద్యం తాగించి అత్యాచారం చేశారు ప్రత్యేక బృందాలతో గాలించి ఆటో డ్రైవర్ తో పాటు పలువురు వ్యక్తులను అరెస్టు చేశారు మిగతా నిందితుల కోసం గాలించడం మొదలుపెట్టారు పక్క ప్రణాళికతో నెట్వర్క్ ప్రకారంగా జరిగిందని చెప్పవచ్చు వాస్తవంగా ఈ ఘటన దేశవ్యాప్తంగా చిన్నారుల భద్రతపై మరోసారి తీవ్ర చర్చకు దారి తీసింది. అమ్మాయిని రోజుల తరబడి హోటల్ లో తిప్పుతూ బంధించి మద్యం తాగించి 30 మంది అత్యాచారం చేయడం చాలా బాధాకరం అమ్మాయి అత్యాచారంలో పాల్గొన్న సహకరించిన హోటల్ యజమానుల పైన అదేవిధముగా 30 మంది అత్యాచార చేసిన వారిని తక్షణమే ఉరి తీయాలని చెప్పి డిమాండ్ చేస్తున్నాం. ఈ ఘటన మరువకముందే శనివారం రోజున పశ్చిమబెంగాల్లో జరిగిన 12 సంవత్సరాల అమ్మాయి పైన నలుగురు పలుమార్లు అత్యాచారం చేసి చంపి నీటి కుంటలో పడేయడం జరిగింది .శనివారం రోజున అమ్మాయి ఫ్రెండు బర్త్డే గిఫ్ట్ కొందామని బయటికి పోయి మధ్యాహ్నమైన అమ్మాయి ఇంటికి రాలేకపోవడంతో అమ్మాయి తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్ పోయి ఫిర్యాదు చేస్తే పోలీస్ వారు ఇప్పుడే నలుగురు కలిసి అమ్మాయిని తీసుకుపోయారని చెప్పడం జరిగింది హుటాహుటిన తల్లిదండ్రులు గ్రామస్తులకు వారి బంధుమిత్రులకు చెప్పడంతో ఒక్కరిని దొరకబట్టి కొట్టారు. అమ్మాయి ని అత్యాచారం చేసి అమ్మాయిని చంపి నీటి కుంటలో వేశామని చెప్పడంతో అతనిని అమ్మాయి ని ఎక్కడైతే చంపి నీటి గుంటలో వేశారో అక్కడికి నిందితున్ని తీసుకొని చూపించారు అటు పిమ్మట కోపద్రిక్తులైన కుటుంబ సభ్యులు గ్రామస్తులు అతనిని కొట్టడంతో హాస్పిటల్ కు తీసుకుపోయారు. ఇటువంటి అఘాయిత్యాలు అత్యాచారాలు చేస్తున్న వారిపైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన శిక్షలు వేస్తే తప్ప ఇలాంటివి జరగకుండా భయపడే విధంగా శిక్షలు ఉండాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

పీపుల్స్ డైరీ
వరంగల్
గురువారం, 9 జులై 2026
సంపుటి : 18, సంచిక : 123


# తెలంగాణలో మోగనున్న మరో ఎన్నికల నగరా

- ఆగస్టులో ఎన్నికల నోటిఫికేషన్
- సెప్టెంబర్ చివరి వారంలో ఎన్నికలు



**చిట్యాల, జులై 8 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ రాష్ట్రంలో సెప్టెంబర్ లో ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి మరో ఎన్నికల నగరా మోగనున్నట్లు తెలుస్తోంది. ప్రాదేశిక అనగా ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల పై ప్రభుత్వం ఫోకస్ పెట్టినట్లు తెలుస్తుంది. రాష్ట్రంలో 566 జెడ్పిటిసి 5773 ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణపై వచ్చేనెల అనగా ఆగస్టులో నోటిఫికేషన్ రానున్నట్లు సెప్టెంబర్ చివరి వారంలో ఎన్నికల నిర్వహణ జరగనున్నట్లు తెలుస్తుంది. ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలు సెప్టెంబర్ 30వ తారీకు లోపు నిర్వహించనున్నట్లు తెలుస్తుంది. ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే సన్నాహాలు ప్రారంభించినట్టు భావిస్తున్నారు. అలాగే 42 శాతం బీసీ రిజర్వేషన్లపై మరోసారి పూర్తిస్థాయి చర్చ ఉండనున్నట్లు భావిస్తున్నారు. ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు బిల్లుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం లేదని తెలుస్తుంది. సర్పంచ్ ఎన్నికలు మున్సిపల్ ఎన్నికల అనంతరం ప్రాదేశిక ఎన్నికలపై నాయకులు కన్నేశారు. ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలిచి ఎంపీటీసీ జెడ్పీటీసీ పదవులను చేజిక్కించుకోవడానికి గ్రామాల్లో నాయకులు యువత మాజీ ప్రజా ప్రతినిధులు ఇప్పటికే పావులు కదుపుతున్నారు. ఆశావాహులు సైతం ప్రయత్నాలు మొదలుపెట్టారు. ప్రభుత్వం ఎప్పుడు ఏ క్షణాన ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్ ఇస్తుందని కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు. అదేవిధంగా గ్రామాల్లో నాయకులు చదువుకున్న యువత ప్రాదేశిక పోరుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఇదే కోణంలో..ఉన్న ఊరు కన్న తల్లి లాంటిది అని మన పెద్దలు చెబుతుంటారు. పుట్టిన ఊరుకు ఎంతో కొంత ఉపకారం చేయాలని అలా చేయడం వల్లనే పుట్టిన గడ్డ రుణం తీర్చుకున్నట్లు అవుతుందనే భావన ప్రతి ఒక్కరిలో ఉంటుంది. గ్రామాల్లో ఇప్పటికే నూతన సర్పంచ్ లు కొలువుదీరారు. నూతన పాలకవర్గాలతో గ్రామపంచాయతీల్లో పాలన సజావుగా నడుస్తుంది. దాదాపు సెప్టెంబర్ మొదటి వారంలో జరగబోయే ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల సమరానికి నాయకులు యువత సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మండల జిల్లా పరిషత్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు యువత సై అనే విధంగా ఎప్పటి నుండో గ్రామాల్లో నాయకులు యూత్ ప్రణాళికలు రచిస్తుంది. తాజాగా సర్పంచి పదవి కోసం పోటీ చేసి ఓడిపోయిన వారు మాజీ సర్పంచ్లతో పాటు గత ఎన్నికల్లో ఓడిపోయిన వారు త్వరలో జరగబోయే ఎంపీటీసీ జడ్పీటీసీ పదవులను దక్కించుకునే ప్రయత్నాలు ప్రారంభించారు. గ్రామాల్లో యువత వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఎంపీటీసీ జడ్పీటీసీ కావాలని పట్టుదలతో ఉన్నారు. అట్టి పదవిని చేపట్టేందుకు నాయకులతో పాటు యువత సన్నద్ధమవుతున్నారు.పరిషత్ ఎన్నికల రిజర్వేషన్ల ప్రకటనపై ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహులు ఎదురుచూస్తున్నారు. స్థానికంగా గ్రామస్థాయిలో కొన్ని శివారు పల్లెలను కలుపుకుంటూ ఉండే ఎంపీటీసీ పదవి కోసం గ్రామాలలో ఆశావాహుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. పదవిని దక్కించుకోవడానికి ఎంత ఖర్చైనా వెనుకాడేది లేదని వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రణాళికలతో ముందుకెళుతున్నట్లు సమాచారం. వివిధ రాజకీయ పార్టీలలోని యువకులతో పాటు ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేని యువరక్తం ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల సమరానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది. అదేవిధంగా రాజకీయ కురువృద్ధులు సైతం ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఇప్పటి నుండే వారి రాజకీయ గాడ్ ఫాదర్ లను కలుస్తూ విన్నవించుకుంటున్నట్లు చర్చలు జరుగుతున్నాయి.

కానీ దీన్ని ఎదుర్కోవడానికి గ్రామాల్లోని యువత ఒక్కటిగా మారి ఎంపీటీసీ ఎన్నికలకు సై అంటున్నారు. గతంలో సర్పంచ్ లేదా ఎంపీటీసీ పదవి పొందాలంటే ఎక్కువమంది 45 సంవత్సరాల పైన వారు మాత్రమే పోటీ చేసేవారు. ఎవరైనా యువత పోటీ చేయాలని భావించిన ఇంకా సమయం ఉంది ఇప్పుడే వద్దు అని గ్రామంలోని పెద్దలు రాజకీయ కురువృద్ధులు వారికి సర్ది చెప్పేవారు. కానీ ప్రస్తుతం యూత్ మైండ్ సెట్ మారింది. వారు నూతన ట్రెండ్ ఫాలో అవుతూ నూతన ట్రెండును సెట్ చేసే స్థాయిలో ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం దరఖాస్తులు చేసి ఎదురుచూసి ఉద్యోగాలు రాక కన్న తల్లి లాంటి ఉన్న ఊరిలోనే వ్యవసాయ పనులు కూలీ పనులు ఉపాధి హామీ పనులు చేసుకుంటూ ఇంటి వద్దనే ఉంటున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల వ్యాప్తంగా గ్రామాల్లో ఎంపీటీసీ పదవి చేయాలని యువతరం ఆశగా ఎదురుచూస్తున్నారు. త్వరలో అనగా సెప్టెంబర్ నెలలో జరగబోయే ఎంపీటీసీ జడ్పిటిసి పదవిపై యువత కన్ను పడింది. గ్రామ సర్పంచ్ పదవి తరువాత ఎంపీటీసీ జడ్పీటీసీ పదవి పై నేటి యువత ఆసక్తి కనబరుస్తుంది. 2018 లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలను పరిశీలించినట్లయితే యువతరమే మండల వ్యాప్తంగా సర్పంచులుగా వార్డు మెంబర్లుగా ఎంపీటీసీ లుగా జడ్పిటిసిలుగా వివిధ ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యారు. ముఖ్యంగా చిట్యాల మండలంలో యువతరం ఎక్కువ సంఖ్యలో ఉంది. త్వరలో జరగబోయే ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల్లో ఎంపీటీసీ జడ్పీటీసీ లుగా తదితర ప్రజాప్రతినిధులుగా ఎన్నిక అయ్యేందుకు యువత పోటీ చేసి ఆ పదవులను అలంకరించేందుకు సిద్ధంగా ఉన్నారు. ప్రస్తుత కాలంలో సర్పంచి పదవికి ప్రాధాన్యత సంతరించుకుంది. ఆ తరువాత ఎంపీటీసీ పదవి పై యువతకు ఆసక్తి పెరిగింది. తను పుట్టి పెరిగిన ఊరుని అభివృద్ధి చేయాలని అందుకోసం ఊరుకు చేయాల్సిన అభివృద్ధి పనులపై యువత ఇప్పటికీ అవగాహన కలిగి ఉన్నారు. అదేవిధంగా సామాజిక మాధ్యమాల ద్వారా కూడా వివిధ సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకోవడానికి యువత తాపత్రయపడుతుంది. మండల ప్రజలు కూడా ఈసారి యువతకే అవకాశం ఇవ్వాలనే ఆలోచనలో ఉన్నారు. త్వరలో అనగా దాదాపు సెప్టెంబర్ నెలలో రాబోయే ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల నోటిఫికేషన్ కోసం యూత్ ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. రాజకీయ పార్టీల గుర్తులతో జరిగే ఎన్నికల్లో గ్రామాల్లో ఎవరికైతే మంచి పేరు ఉందో ఎవరైతే గెలుస్తారో అలాంటి యువత కోసం నాయకుల కోసం వివిధ రాజకీయ పార్టీలోకి ఆహ్వానించేందుకు యువతకు గాలం వేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే వివిధ రాజకీయ పార్టీల్లోని సీనియర్ నాయకులు తమకంటే తమకు ఎంపీటీసీ జడ్పీటీసీ పదవి టికెట్ కోసం ప్రయత్నాలు మొద లుపెట్టారు. రాజకీయ పార్టీల్లోని పెద్దలను కలుస్తూ తమకే టికెట్ కేటాయించాలని వివిధ రాజకీయ నాయకులు ప్రయత్నాలు ఎప్పటినుండో మొదలుపెట్టారు. ఏది ఏమైనా ఈసారి మండల పరిషత్ జిల్లా పరిషత్ ఎన్నికలు రసవత్తరంగా జరిగే అవకాశం ఉంది.ఎలాగైనా ఈసారి పరిషత్ ఎన్నికల్లో యువత పోటీ చేసి ప్రత్యర్థులకు గట్టి పోటీ ఇచ్చే అవకాశం ఉంది. కాబట్టి కన్న తల్లి లాంటి ఉన్న ఊరు అభివృద్ధి కోసం ఎంపీటీసీ జడ్పిటిసి పదవితో ప్రజాప్రతినిధిగా ఎన్నికై గ్రామాల అభివృద్ధిలో యువత పాత్రను యువశక్తిని చాటడానికి సిద్ధంగా ఉంది. యువత రాజకీయాల్లోకి రావాలి మార్పు యువతతోనే సాధ్యమని భావించి నిరూపించడానికి రాజ్యాంగ బద్ధంగా ప్రజాస్వామ్య యుతంగా ప్రజా ప్రతినిధి అనే పదవులతో పల్లెలు గ్రామాల అభివృద్ధిని పరుగులు పెట్టించడానికి యువశక్తి పరిషత్ ఎన్నికల పోరు కోసం సిద్ధంగా ఉన్నట్లు మండల ప్రజలు పేర్కొంటున్నారు.

# ప్రభుత్వ హామీ మేరకు 100 రోజుల్లో పెన్షనర్ల బకాయిలన్నీ అందజేయాలి

## రాష్ట్ర అధ్యక్షులు కోహెడ చంద్రమౌళి

**జమ్మికుంట. జులై 08పీపుల్స్ డైరీ :** అనేక ఉద్యమాలు, నిరసన కార్యక్రమాలు, ఆందోళనలు చేపట్టిన అనంతరం రిటైర్డ్ ఉద్యోగులకు రావలసిన బకాలన్నిటిని 100 రోజుల్లో చెల్లిస్తానని రాష్ట్ర ప్రభుత్వం జేఏసీకి ఇచ్చిన మాట నిలుపుకోవాలని రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోహెడ చంద్రమౌళి,ప్రధాన కార్యదర్శి కొంపెల్లి బిక్షపతి అన్నారు. రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఈరోజు (08. 07.2026) బుధవారం రోజున హైదరాబాదులోని రెవెన్యూ కార్యాలయం మూసారాంబాగ్ లో జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించి ప్రసంగించిన రాష్ట్ర అధ్యక్షులు కోహెడ చంద్రమౌళి మాట్లాడుతూ పెన్షనర్ల బకాయిలు పూర్తిగా చెల్లించాలని, ప్రభుత్వం రాష్ట్ర జేఏసీకి ఇచ్చిన మాట ప్రకారం రిటైర్డ్ ఉద్యోగులకు రావలసిన బకాయిలు 100 రోజుల్లో 6000 కోట్లు చెల్లిస్తానని మాట ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఇప్పటివరకు 4000 కోట్లు మంజూరు చేసిందని, రాష్ట్రవ్యాప్తంగా 26,000 మంది రిటైర్డ్ అయిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలు అందే వరకు ప్రతినెల 2000 కోట్లు చెల్లించాలని ప్రభుత్వానికి కోరారు. 2024 మార్చి నుంచి రిటైర్మెంట్ అయిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రావలసిన బకాయిలు అందక అనేక ఇబ్బందులు పడుతున్నారనిష్ట్ర, బకాయిలు అందక నిన్న జనగాం జిల్లాలో రిటైర్డ్ ఉద్యోగి ఆత్మహత్య చేసుకు న్నాడని, అతని మరణంతో ఇప్పటివరకు 100 మంది బకాయిలు అందక చనిపో యారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రిటైర్మెంట్ అయిన వారికి వరుస క్రమంలో బకాయిలు చెల్లించాలని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొంపెల్లి బిక్షపతి మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత అట్టహాసంగా ప్రవేశపెట్టిన ఎంప్లాయిస్ హెల్త్ స్కీం వెంటనే అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీధర్ల ధర్మేంద్ర, కందుకూరి దేవదాసు, ఆర్థిక కార్యదర్శి గండ్ర రవీందర్ రావు, అదనపు ప్రధాన కార్యదర్శి జనపాల వెంకటయ్య, పొనుగోటి కోటయ్య, గణేష్, శంకర్, జగదీశ్వర చారి, కనపర్తి దివాకర్, కిషన్ నాయక్, మహమూద్ అలీ, కడారి భోగేశ్వర్, రామకోటేశ్వరరావు తదితరులు హాజరైనారు.



# వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం..హుస్నాబాద్‌తో వైఎస్సార్‌కు ప్రత్యేక అనుబంధం



వైయస్సార్ జయంతి వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు..

**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) జులై 8:** హుస్నాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, వైఎస్సార్‌కు హుస్నాబాద్ ప్రాంతంతో ఉన్న అవినాభావ సంబంధాన్ని గుర్తు చేసుకున్నారు. 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి దోహదపడిన చారిత్రాత్మక పాదయాత్ర సందర్భంగా వైఎస్సార్ హుస్నాబాద్‌కు వచ్చి ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారని తెలిపారు. అలాగే మాజీ కేంద్ర మంత్రి గులాం నబీ ఆజాద్‌తో కలిసి హుస్నాబాద్‌లో బస్సు యాత్ర కూడా నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. హుస్నాబాద్ ప్రజల సమస్యలపై వైఎస్సార్‌కు పూర్తి అవగాహన ఉండేదని, "హుస్నాబాద్ ప్రజల గుండెచప్పుడు లబ్ డబ్ కాదు... గౌరవెల్లి ప్రాజెక్టు వరద కాలువ" అంటూ ఈ ప్రాంత సాగునీటి అవసరాన్ని స్పష్టంగా ప్రస్తావించారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం హుస్నాబాద్‌కు వచ్చి గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి ఈ ప్రాంత అభివృద్ధికి బాటలు వేసారని తెలిపారు. వరద కాలువ ద్వారా హుస్నాబాద్ ప్రాంతానికి సాగునీరు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. హుస్నాబాద్ ప్రాంత అభివృద్ధిపై వైఎస్సార్ ప్రత్యేక దృష్టి పెట్టారని, ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంజూరు చేసి పేద విద్యార్థులకు ఉన్నత విద్య అవకాశాలు కల్పించారని కొనియాడారు. ఈ ప్రాంతానికి చెందిన దివంగత బొమ్మ వెంకటేశ్వర్లు, సీపీఐ నేత చాడ వెంకటరెడ్డి, ప్రస్తుత రాష్ట్ర మంత్రి, హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్‌లతో వైఎస్సార్‌కు సన్నిహిత సంబంధాలు ఉండేవని పేర్కొన్నారు. మాట ఇచ్చి మడమ తిప్పని నాయకుడిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. పేద, మధ్యతరగతి విద్యార్థుల ఉన్నత విద్య కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని అమలు చేసి వేలాది మంది ఇంజినీర్లు, డాక్టర్లు, ఇతర వృత్తి నిపుణులుగా ఎదగడానికి అవకాశం కల్పించారని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయడంతో పాటు వృద్ధులకు పెన్షన్లు పెంచారని చెప్పారు.అపర భగీరథుడిగా పేరుగాంచిన వైఎస్సార్ తన హయాంలో రాష్ట్రవ్యాప్తంగా 74కు పైగా సాగునీటి ప్రాజెక్టులను ప్రారంభించి వ్యవసాయ రంగానికి కొత్త ఊపునిచ్చారని అన్నారు. ఆయన ప్రారంభించిన అనేక సంక్షేమ పథకాలను తరువాత వచ్చిన ప్రభుత్వాలు కూడా కొనసాగించడం ఆయన దూరదృష్టికి నిదర్శనమని పేర్కొన్నారు.వైఎస్సార్ ఆశయాలు, సేవలు నేటికీ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని, కాంగ్రెస్ కార్యకర్తలు ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ప్రజాసేవకు అంకితమవ్వాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజాపాలన ప్రభుత్వం కూడా వైఎస్సార్ సంక్షేమ భావజాలాన్ని కొనసాగిస్తూ ప్రజల అభ్యున్నతి కోసం పనిచేస్తోందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ రవీందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎండి. హసన్, పట్టణ, మండల అధ్యక్షులు వి. వెంకటరమణ ,వెన్నరాజు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సింగిల్ విండో, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యూ ఐ, మహిళా నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు వెంటనే విడుదల చేయాలి

## లబ్ధిదారులను ప్రభుత్వం ఆదుకోవాలి..అయిలేని మల్లికార్జున రెడ్డి డిమాండ్



**హుస్నాబాద్, టౌన్: (పీపుల్స్ డైరీ) జూలై 8 :** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని బిఆర్ఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ నాయకుడు అయిలేని మల్లికార్జున రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ పథకం కింద ఇళ్లు నిర్మిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని, ఆ హామీని నమ్మి అనేక మంది లబ్ధిదారులు ప్రైవేట్ అప్పులు చేసి సొంత ఇంటి కల నెరవేర్చుకునేందుకు ఇళ్లు నిర్మించుకున్నారని, నిర్మాణ పనులు పూర్తి చేసినప్పటికీ చివరి విడత బిల్లులు ఇప్పటికీ విడుదల కాకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు పూర్తవుతున్నా మొదటి విడత బిల్లులే పూర్తిగా చెల్లించలేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసి, అప్పుల భారంతో ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలను ఆదుకోవాలని అయిలేని మల్లికార్జున రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

# రైతు ఆశీర్వాద సభను ప్రతిష్టత్మాకంగా తీసుకోని రైతులను తీసుకురావాలి



**సింగరేణి (కారేపల్లి) జూలై 8 (పీపుల్స్ డైరీ):** వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఈ నేల 10తారీఖున చింతకాని మండలం జగన్నాధపురం ఇ రోడ్ లోజరిగే రైతుఆశీర్వాద సభనువిజయవంతం చేయాలనీ వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు,సింగరేణి మండలఅధికారులు,ప్రజాప్రతినిధులతో అప్పయిగూడెం రైతువేదికలో సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేసి అందరు ప్రణాళిక బద్ధంగా పనిచేస్తూ సభను విజయవంతం చేయాలనీ కోరారు, రైతులకు చెప్పిన మాట ప్రకారం ఖరీఫ్ సీజన్ రైతుబందుపెట్టుబడి సహాయాన్ని వారి వ్యక్తిగతఖాతాలకు జమచేయడంజరుగుతుందని తెలిపారు, ఈసమావేశంలో రాష్ట్రగిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్,తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ పద్మావతి, ఎంపీవో రాజేంద్రప్రసాద్, ఏ ఓ అశోక్ కుమార్,సెర్ప్ ఏపీఎం వెంకటేశ్వర్లు, ఏ ఈ ఓ బాలు, యస్.ఐ,గోపి, పార్టీమండల అధ్యక్షులురాంబాబు, జిల్లా నాయకులు రామ్మూర్తినాయక్, చంద్రప్రకాష్, సురేందర్ మనియర్,మండల సర్పంచ్ లు రంజిత్ కుమార్, టోనీ, హీరాలాల్, రాందాస్, రాఘవులు,కిరణ్ కుమార్, వెంకటేశ్వర్లు, వీరాస్వామి, ఎల్లయ్య, పంచాయతీ కార్యదర్శులు, జి పి ఓ లు లు తదితరులు పాల్గొన్నారు

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.



**భూపాలపల్లి జూలై 8 పీపుల్స్ డైరీ :** ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైందని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించారు. తమ కుటుంబ సభ్యులకు, బంధువులకు ఓటరు నమోదు ప్రక్రియపై సమాచారం అందించి, అందరికీ ఓటు హక్కు లభించేలా చొరవ చూపాలని సూచించారు.ఈ నెల 24వ తేదీ వరకు ఓటరు నమోదు, సవరణలకు అవకాశం ఉందని తెలిపారు.18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో అధికారులు మరియు మైనారిటీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవం



**మేడ్చల్ జూలై 08 (పీపుల్స్ డైరీ) :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మేడ్చల్ జిల్లా మైసమ్మగూడ శాఖ ఆధ్వర్యంలో మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ లో సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి శ్రవణ్ బిరాజ్ మాట్లాడుతూ జాతీయ పునిర్మాణమే ఎబివిపి యొక్క లక్ష్యం. కేవలం విద్యార్థులు ద్వారానే జాతీయ పునర్నిర్మాణం జరుగుతుంది. విద్యార్థులు అందరూ సోషల్ మీడియా మోజు లో పడి తమ జీవితాన్ని వృథా చేసుకుంటున్నారు, కావున తమ సమయాని స్కిల్ డెవలప్మెంట్లో, ఇన్నోవేషన్ లో వినియోగించి ప్రపంచంలోనే భారతదేశం మొదటి స్థానం లో ఉండేలా చేయాలి అని కోరుకున్నారు.అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేశ పునర్నిర్మాణంలో ప్రముఖమైనటువంటి పాత్ర పోషించడం జరిగింది. విద్యార్థులకు అనేక రకాల వేదికలు ఇవ్వడం జరిగింది అందరూ వాటిని వినియోగించాలి అని కోరుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కూకట్పల్లి విభాగ్ కన్వీనర్ నాగేష్, మేడ్చల్ జిల్లా కన్వీనర్ మృత్యుంజయ, నగర కార్యదర్శి శివ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆశిష్, నాగాశేషు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## స్థానిక డిగ్రీ కళాశాలలో ఓరియంటేషన్ కార్యక్రమం

**ఏటూరు నాగారం జూలై 8 (పీపుల్స్ డైరీ) :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం డిగ్రీలో మొదటి సంవత్సరం ప్రవేశం పొందిన విద్యార్థినీ విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బి.రేణుక అధ్యక్షత వహించి, విద్యార్థులకు సిలబస్ గురించి, కొత్తగా వచ్చిన వివిధ కోర్సుల గురించి సెమిస్టర్ విధానం గురించి విద్య ప్రణాళికలను విద్యార్థులకు వివరించారు. ఇట్టి కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్, డి.నవీన్, సి ఎచ్. వెంకటయ్య, డాక్టర్,పి .జ్యోతి, కనీస్ ఫాతిమ, సంపత్, రమేష్, జీవవేణి, శ్రీధర్, రాజశేఖర్, భావన, భారతి, భాస్కర్, శ్రీకాంత్ మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పివి పాఠశాలలో ఆధ్వర్యంలో ఘనంగా వనమహోత్సవం

**నాటిక ప్రతి ఒక్క మొక్కని కాపాడుకోవాలి మండల విద్యాధికారి శంకర్**



**మేడ్చల్ జూలై 08(పీపుల్స్ డైరీ) :** మేడ్చల్ పట్టణంలోని పాపారాయ విద్యానికేతన్ పాఠశాల ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీ పాఠశాల విద్యార్థులు, ఏబీపీ హర్షిత్ బృందం ఉపాధ్యాయుల నేతృత్వంలో పట్టణ ప్రధాన వీధుల గుండా భారీ అవగాహన ర్యాలీ నిర్వహించి పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. “మొక్కలు నాటండి ప్రకృతిని కాపాడండి”, “చెట్లను పెంచుదాం భవిష్యత్తును రక్షిద్దాం” అనే నినాదాలతో ర్యాలీ కొనసాగింది. ర్యాలీ అనంతరం విద్యార్థులు మండల విద్యాధికారి కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ శంకరయ్య విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి దానిని పెద్ద చెట్టుగా తీర్చిదిద్దాలని, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. చెట్ల పెంపకం ద్వారా కాలుష్యాన్ని తగ్గించి భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థుల్లో చిన్నప్పటి నుంచే ప్రకృతిపై ప్రేమ, పర్యావరణ పరిరక్షణపై బాధ్యత పెంపొందించడమే వనమహోత్సవ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. పాఠశాల డైరెక్టర్ నరసింహులు మాట్లాడుతూ వృక్షో రక్షతి రక్షిత అని అన్నారు. మనం ప్రకృతిని కాపాడుకుంటే ప్రకృతి మనల్ని కాపాడుతుందని ఇప్పుడున్న పరిస్థితుల్లో మనం కల్లారా చూస్తున్నామని ఇక్కడ కూడా చెట్లు నరకం ఇవ్వకుండా జాగ్రత్త పడాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రామేశ్వర్ రెడ్డి, నరసింహులు గౌడ్, భూపాల్ రెడ్డి , అకాడమిక్ ఇంచార్జ్ అనిత ప్రియ, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది శ్రీనివాస్, సుధ రాణి, మహేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యావ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**



**భూపాలపల్లి జూలై 8 పీపుల్స్ డైరీ :** విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని, విద్యావ్యవస్థ బలోపేతానికి మరియు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కేజీబీవీ, మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల సంక్షేమ అధికారులు, ప్రిన్సిపాల్స్‌తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వారిగా వసతి గృహలలో సౌకర్యాలు కల్పన, మరమ్మతులు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ వసతి గృహాలలో చదువుకునే విద్యార్థులకు ప్రతి విషయంలో మనం బాధ్యత వహించాలని తెలిపారు. ప్రభుత్వ వసతి గృహాల్లో మౌలిక వసతుల కల్పన కోసం కాంట్రాక్టు పనులు తీసుకుని, గడువులోగా పూర్తి చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న గుత్తేదారులకు కాంట్రాక్టర్లకు తక్షణమే నోటీసులు జారీ చేయాలని, స్పందించని వారిని నిబంధనల ప్రకారం బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని సూచించారు. వసతి గృహాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యార్థుల సీట్లు ఖాళీగా ఉండకూడదని, అర్హులైన విద్యార్థులకు ఆయా సీట్లను కేటాయించి వంద శాతం భర్తీ చేయాలని స్పష్టం చేశారు. అలాగే అన్ని హాస్టళ్లలో ఉన్న సౌకర్యాలు, సిబ్బంది ఖాళీల వివరాలపై సమగ్ర నివేదికలు, ప్రతిపాదనలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఉపాధ్యాయుల మధ్య సమన్వయం ఉండాలని, విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయొద్దని సూచించారు. అన్ని వసతి గృహాలు తనిఖీ చేయాలని సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తేవాలని స్పష్టం చేశారు. సదుపాయాల్లో రాజీ పడొద్దని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. విద్యారుల సౌకర్యాలు కల్పనలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని డీఈఓను ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం, నాణ్యమైన విద్యాబోధన, మెరుగైన భోజన సదుపాయాల కల్పనలో అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. వసతి గృహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత వార్డెన్లు, ప్రిన్సిపాల్స్‌పై ఉందన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని హెచ్చరించారు. మెనూ అమలు చేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, విద్యా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు, జిల్లా కో ఆర్డినేటర్లు, అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపాల్స్, హెడ్‌మాస్టర్లు, హాస్టల్ వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన ఫలితాలే లక్ష్యంగా పనిచేయాలి-డీఐఈఓ రవీందర్ రెడ్డి

**విద్యార్థినులకు అల్పాహారం, భోజనం...**

**హుస్నాబాద్, టౌన్: (పీపుల్స్ డైరీ) జూలై 8:** సిద్దిపేట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె. రవీందర్ రెడ్డి హుస్నాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను బుధవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలకు సంబంధించిన పరిపాలనా, విద్యా రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ వి. లలిత, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందితో సమావేశమై ప్రస్తుత విద్యా సంవత్సరంలో మరింత మెరుగైన ఇంటర్మీడియట్ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని సూచించారు. గత విద్యా సంవత్సరంలో కళాశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయమని, రాష్ట్ర ర్యాంకులు సాధించిన విద్యార్థినులను ప్రత్యేకంగా ప్రశంసించారు. తెలంగాణ ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థినులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం



అందిస్తున్నట్లు తెలిపారు. పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థినులు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలు పొందాలని పిలుపునిచ్చారు. అనంతరం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నాటిన మొక్కలను సంరక్షించి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని సూచించారు. ఈ సందర్భంగా మాజీ ప్రిన్సిపాల్ నల్ల రామచంద్ర రెడ్డి సేవాకాలానికి సంబంధించిన రికార్డుల పరిశీలన కోసం నియమితులైన హుస్నాబాద్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సి. హెచ్. గంగాధర్, చేర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి. లలిత, బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సి. హెచ్. గంగాధర్, చేర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ చక్రవర్తి, అధ్యాపకులు డి. రవీందర్, ఎస్. సదానందం, టి. నిర్మలదేవి, బి. లక్ష్మయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డి. కరుణాకర్, ఎ. సంపత్, ఎస్. కవిత, కె. స్వరూప, జి. కవిత, ఆస్మా ఫిర్దోస్, ఓ. రాణి, జూనియర్ అసిస్టెంట్లు కె. గీతాంజలి, ఎస్. రాములు, రికార్డు అసిస్టెంట్ టి. రమాదేవి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# కుట్టుమిషన్ పంపిణీలో ఎమ్మెల్యే గండ్ర,కలెక్టర్ రాహుల్ శర్మ

**మైనారిటీల సంక్షేమానికి, కృషి..**

**భూపాలపల్లి 08 పీపుల్స్ డైరీ :**రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి, ముఖ్యంగా మహిళల ఆర్థిక స్వావలంబనకు పెద్దపీట వేస్తోందని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. బుదవారంజిల్లా కేంద్రంలోని మంజూర్ నగర్ లోని తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో ఇందిరమ్మ మైనారిటీ మహిళ శక్తి పథకం కింద మైనారిటీ మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా విచ్చేసి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి లబ్ధిదారులకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా మహిళలు స్వయం ఉపాధి సాధించి, ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే ఉద్దేశంతోనే ఈ కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. మైనారిటీ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ కుటుంబాలకు ఆర్థిక ఆసరాగా నిలవాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళ శక్తి పథకం కింద నియోజకవర్గం నుంచి 275 మంది దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి కుట్టు మిషన్స్ అందచేస్తామన్నారు. నేడు 200 మందికి పంపిణీ చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. రంజాన్ పండుగ సందర్భంగా తోఫా ఇస్తున్నట్లు తెలిపారు. 50 మసీదులు నిర్మాణానికి ఒక్కొక్క మసీదుకు 30 వేలు చొప్పున మంజూరు చేసినట్లు తెలిపారు. మైనారిటీ గురుకులం అద్దె భవనంలో ఉండగా పాత జిల్లా కలెక్టర్ కార్యాలయానికి మార్చినట్లు తెలిపారు. 402 మంది మైనార్టీ విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు.



**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ**

జిల్లాలోని అర్హులైన ప్రతి మైనారిటీ మహిళకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. అందిస్తున్న ఈ కుట్టు మిషన్లు మహిళల నైపుణ్యానికి, స్వయం ఉపాధికి ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. లబ్ధిదారులు నైపుణ్యం పెంచుకుని తమ ఆర్థిక ఎదుగుదలకు ఒక సాధనంగా మల్చుకోవాలని పేర్కొన్నారు. అనంతరం వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల యోగక్షేమాలను, వసతులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి సాయంత్రం అల్పాహారం స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కాసేపు ఆత్మీయంగా ముచ్చటించారు. ఆహారం బాగుంటుందా, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే వారి చదువుల గురించి ఆరా తీస్తూ, ఎలా చదువుతున్నారని, ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకుని విద్యార్థులంతా కష్టపడి చదవాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణతో కూడిన విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని, బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకుని తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా కుమార స్వామి, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు ఎకరాల ఆస్తి ఉన్నా అనాథలైన వృద్ధ దంపతులు

- **దమ్మక్కపేటలో భిక్షాటన చేస్తూ దయనీయ జీవితం..**
- **న్యాయం చేయాలని అధికారులకు వేడుకోలు**

**హుజూరాబాద్, జూలై 8 (పీపుల్స్ డైరీ):** కన్న కొడుకే కాలయముడిగా మారిన విషాద ఘటన హుజూరాబాద్ మండలం దమ్మక్కపేటలో వెలుగుచూసింది. ఆరు ఎకరాల వ్యవసాయ భూమి, సొంత ఇల్లు ఉన్నప్పటికీ, ప్రస్తుతం భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్న వృద్ధ దంపతుల పరిస్థితి స్థానికులను కంటతడి పెట్టిస్తోంది. బాధితులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇల్లంతకుంట మండలం పాతర్లపల్లి గ్రామానికి చెందిన కోడారి కొమ-రయ్య, ఓదెమ్మ దంపతులకు నలుగురు కుమార్తెలు, ఒక కుమారుడు రమేష్ ఉన్నారు. కొమరయ్య గతంలో మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి సంస్థలో ఉద్యోగం చేసి సుమారు 20 సంవత్సరాల క్రితం పదవీ విరమణ పొందారు. ఉద్యోగంలో ఉండగానే తన పిల్లలందరికీ వివాహాలు జరిపించి, స్వగ్రామంలో ఆరు ఎకరాల వ్యవసాయ భూమి, పక్కా ఇల్లు ఏర్పాటు చేసుకున్నారు. నాలుగేళ్ల క్రితం భార్య ఓదెమ్మ క్యాన్సర్ బారిన పడటంతో చికిత్స కోసం కొమరయ్య రూ. 4 లక్షలు



అప్పు చేశారు. ఆ అప్పు తీర్చేందుకు ఒక ఎకరం భూమిని విక్రయించాలని కుమారుడు రమేశ్‌కు చెప్పగా, అతడు తీవ్రంగా వ్యతిరేకించాడు. అనంతరం బంధువులతో కలిసి తండ్రిపై దాడి చేయించి, వృద్ధ దంపతులను ఇల్లు, ఆస్తి నుంచి బలవంతంగా బయటకు పంపించినట్లు బాధితులు ఆరోపించారు. ఈ విషయమై కొమరయ్య పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు అయింది. అనంతరం జమ్మికుంట సీఐ సమక్షంలో రాజీ ప్రయత్నాలు జరిగాయి. ఒక ఎకరం భూమి అమ్మి అప్పులు తీర్చడం, రెండు ఎకరాలు వృద్ధ దంపతుల పేరున ఉంచి, మిగిలిన మూడు ఎకరాలు కుమారుడు రమేశ్ పేరున నమోదు చేయాలని ఒప్పందం కుదిరింది. అయితే, పోలీసుల సమక్షంలో అంగీకరించిన రమేశ్ తర్వాత తన నిర్ణయాన్ని మార్చుకొని భూమి అమ్మకుండా కొనుగోలుదారులను బెదిరిస్తూ అడ్డుకున్నాడని బాధితులు తెలిపారు. కొడుకు వేధింపులు తట్టుకోలేక కుమార్తెల ఇళ్లకు వెళ్లినా, అక్కడ కూడా రమేశ్ గొడవలకు దిగడంతో కుమార్తెలకు ఇబ్బంది కలగకూడదని భావించిన వృద్ధ దంపతులు హుజూరాబాద్ మండలం దమ్మక్కపేటలోని బంధువుల వద్దకు చేరుకున్నారు. ప్రస్తుతం దమ్మక్కపేటలో నివసిస్తున్న ఈ వృద్ధ దంపతులు గ్రామస్తుల వద్ద బియ్యం, నిత్యావసర వస్తువులు అడుగుతూ జీవనం సాగిస్తున్నారు. వారి దయనీయ పరిస్థితిని గమనించిన మందకుల యాచకులు కూడా బియ్యం, నిత్యావసర సరుకులు అందించి మానవత్వాన్ని చాటుకున్నారని స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా కొమరయ్య మాట్లాడుతూ, “క్యాన్సర్‌తో బాధపడుతున్న నా భార్యకు ప్రతి నెల సుమారు రూ. 3 వేల మందుల ఖర్చు అవుతోంది. ప్రభుత్వం ఇచ్చే వృద్ధాప్య పెన్షన్ సరిపోవడం లేదు. జీవితాంతం కష్టపడి సంపాదించిన ఆస్తి ఉన్నా ఈ వయసులో భిక్షాటన చేయాల్సిన పరిస్థితి వచ్చింది” అంటూ కన్నీటి పర్యంతమయ్యారు. తమ సమస్యను జిల్లా కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులకు పలుమార్లు విన్నవించినా పరిష్కారం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ కుమారుడిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, తమకు చెందాల్సిన ఆస్తిని ఇప్పించి న్యాయం చేయాలని వృద్ధ దంపతులు వేడుకుంటున్నారు.

# డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఘన నివాళులు

- **ప్రజా సంక్షేమానికి చిరునామాగా నిలిచిన మహానేత వైఎస్సార్**
- **సేవలను స్మరించుకున్న కాంగ్రెస్ నాయకులు**

**ఏటూరునాగారం జూలై 8 (పీపుల్స్ డైరీ) :** మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనలతో, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా 2004--2009 మధ్య అమలు చేసిన సంక్షేమ పథకాలు రాష్ట్ర చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించాయని పేర్కొన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యం, 108 అత్యవసర అంబులెన్స్ సేవలు, 104 గ్రామీణ ఆరోగ్య సేవలు, ఇందిరమ్మ గృహాల పథకం, జలయజ్ఞం ద్వారా సాగునీటి ప్రాజెక్టులు, ఫీజు రీయింబర్స్‌మెంట్, పేద విద్యార్థులకు ఉన్నత విద్య అవకాశాలు వంటి అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసి కోట్లాది మంది ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చారని కొనియాడారు. ప్రజల మధ్య పాదయాత్ర చేసి వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి కట్టుబడి పనిచేసిన నాయకుడిగా వైఎస్సార్ చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధి, రైతు సంక్షేమం, విద్య, వైద్యం, సాగునీటి రంగాలకు ఆయన అందించిన ప్రాధాన్యత రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది వేసిందని అన్నారు. సంక్షేమ పాలనకు మారుపేరుగా నిలిచిన వైఎస్సార్ ఆశయాలను కొనసాగించడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు. ప్రజల కోసం అంకితభావంతో పనిచేసిన ఆయన సేవలు తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని, ప్రజల హృదయాల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, ములుగు జిల్లా ఆత్మ చైర్మన్ చిట మట రఘు, ఆర్ టి సి డైరెక్టర్ వసంత శ్రీనివాస్, మండల కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య,ఖలీల్, టౌన్ అధ్యక్షులు



రంజిత్, సర్వ అక్షిత్, పోల బోయిన గోపాల్, గంపల శివ కుమార్, గికురూ భాగ్య, రమాదేవి, ఉదయ్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భూ రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడిగా సారయ్య




**కేసముద్రం, జూలై 8 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ భూ రక్షణ సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా కేసముద్రం మండల కేంద్రానికి చెందిన పందుల సారయ్యను నియమించారు. ఈ నియామకం తెలంగాణ భూ రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసన్న ఆదేశాల మేరకు జరిగింది. ఉమ్మడి వరంగల్ జిల్లాల అధ్యక్షులు దళిత రత్న నత్తి కోర్నేల్ నియామక పత్రాన్ని పందుల సారయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా నత్తి కోర్నేల్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ 2003 ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చిన విధంగా ప్రభుత్వ భూములకు లావాణి పట్టా, ఇనాం ఇతర భూములకు యాజమాన్యపు హక్కు కల్పిస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు పందుల సారయ్య మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ లావాణి పట్టా భూములకు, ప్రభుత్వ భూములకు పట్టా, యాజమాన్య హక్కు కల్పించేందుకు కృషి చేస్తానని చెప్పారు. తన నియామకానికి సహకరించిన దళిత రత్న దెబ్బ రమేష్, తెలంగాణ భూ రక్షణ సమితి రాష్ట్ర కోఆర్డినేటర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సిద్దులు జిల్లా అధ్యక్షులు తదితరులకు పేరుపేరునా ఉద్యమ వందనాలు తెలియజేశారు.


# ఉప్పరపల్లి ఎంపీపీ స్కూల్లో సేవా కార్యక్రమాలు




**కేసముద్రం, జూలై 8 (పీపుల్స్ డైరీ) :** కేసముద్రం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలోని ఎంపీపీ ప్రాథమిక పాఠశాలలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు బాల్య వివాహాల దుష్ప్రభావాలపై అలాగే పోషక ఆహారం ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. మత్తు పానీయాలు, మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాల గురించి కూడా విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లయన్ తంగేళ్ళపల్లి భాస్కర్ తండ్రి నందయ్యచారి జ్ఞాపకార్థం రూ.6000 విలువగల 3 సీలింగ్ ఫ్యాన్లు పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి లయన్ వైద్యులు ఎస్. నాగమణి విశిష్ట అతిథి మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి హాజరయ్యారు లైన్స్ క్లబ్ కేసముద్రం చార్టర్ అధ్యక్షులు లయన్ వైద్యులు కే. చంద్రశేఖర్, అధ్యక్షులు యర్నం శ్రీరాములు, కోశాధికారి లయన్ మడిపెద్ది వెంకటేష్ తో పాటు బొగ్గోజు నాగేశ్వర చారి, లక్కాకుల సత్యనారాయణ, బెజ్జం ప్రేమ్ కుమార్, చింత కరుణాకర్, పరంకుశం శ్రీహరి, జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్, మండల ప్రజా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నెహ్రూ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య...

## విద్యార్థులకు రూ.4 వేల విలువైన నోట్ బుక్స్ అందజేసిన ఉపాధ్యాయుడు...




**కేసముద్రం, జూలై 8 (పీపుల్స్ డైరీ) :** ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని ఎంపీ యుపీఎస్ రంగాపురం పాఠశాల ప్రధానోపాధ్యా యులు గోపాల శ్రీధర్ అన్నారు. కేసముద్రం మండలం,రంగాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు టి. కృష్ణమూర్తి విద్యార్థులకు రూ. 4 వేల విలువైన నోట్ బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల శ్రీధర్ మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని, విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలోని అన్ని వనరులను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా దాత, పాఠశాల ఉపాధ్యాయుడు కృష్ణమూర్తిని హెచ్ఎం గోపాల శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు రవి,రమేష్, సంతోష్ ,కృష్ణమూర్తి ,షాహిదా బేగం, సరిత, అంగన్ వాడీ టీచర్ జయమ్మ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నాగుర్ల



**మొగుళ్ళపల్లి జూలై 8 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని పర్లపల్లి గ్రామానికి చెందిన గాజుల ఐలక్క ఇటీవల పరమపదించగా, కుటుంబ సభ్యులను తెలంగాణ ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పరామర్శించారు. ఈ సందర్భంగా గాజుల ఐలక్క చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆయన, గాజుల ఐలక్క కుటుంబ సభ్యులు గాజుల మల్లయ్య, రాజయ్య, తిరుపతిని కలసి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యం తెలియజేస్తూ సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పర్లపల్లి గ్రామ సర్పంచ్ జోరిక సదయ్య, మాజి సర్పంచ్ చదువు అన్నారెడ్డి, కొడారి రమేష్ యాదవ్, రెళ్ల రమష్, చిరంజీవి, బండి కుమారస్వామి, రాజ్‌కుమార్, చంద్రారడ్డి, తెలంగాణ ది ఫర్టిలైర్స్, ఫెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకలు రామచంద్రారెడ్డి, రమేష్, జిల్లా నాయకులు రాజేందర్ యాదవ్ తదితరులు నివాళులర్పించారు.

# ప్రధమ వర్ధంతిలో పాల్గొన్న నాయకులు




**చిట్యాల, జూలై 8 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని చిట్యాల గ్రామపంచాయతీ వార్డు సభ్యులు అల్లం అనూష రాజు దంపతుల తాత కీర్తిశేషులు అల్లం ఐలయ్య ప్రధమ వర్ధంతి కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య సీనియర్ నాయకులు బుర్ర లక్ష్మణ్ గౌడ్ బుధవారం పాల్గొని మృతుని చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల రవి గుర్రపు నరసయ్య గుండ రవీందర్ పుల్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# 29న వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు

## అన్నదాన కార్యక్రమ కరపత్రిక ఆవిష్కరణ



**మట్టెవాడ, జూలై 08 (పీపుల్స్ డైరీ):** సాయి సేవాదళ్ ఆధ్వర్యంలో గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 29వ తేదీన బుధవారం నిర్వహించనున్న అన్నదాన, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రికను ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్ త్రిపురనేని గోపీచంద్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోపీచంద్ మాట్లాడుతూ "సేవను మించిన పూజ లేదు" అని అన్నారు. సాయి సేవాదళ్ వారు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరంగా ఉండటంతో పాటు సాయిబాబా బోధించిన మానవసేవే మాధవసేవ అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నాయని అభినందించారు. సాయి సేవాదళ్ అధ్యక్షులు ఆరుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 29న గురుపౌర్ణమి మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. షిర్డీలో నిర్వహించే విధంగా నాలుగు హారతులు, "ఓం సాయి శ్రీ సాయి జయ జయ సాయి" అఖండ ఏకనామ జపం, మధ్యాహ్నం మహాన్నదానం, సాయంత్రం పల్లకి ఉత్సవం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సాయిభక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయి సేవాదళ్ ప్రతినిధులు బచువాల విజయ్ కుమార్, చిట్టిమల్ల విజయ్ కుమార్, బాసాని రాజేంద్రప్రసాద్, పసుపులేటి రవీందర్, వేముల శ్రీనివాస్, అడ్డగూడి కళ్యాణ్, రవీంద్రాచారి, కటకం అశోక్, మాదారపు శివశంకర్, ఇగవా సాయి, సాయిబంధు మహిళా పొదుపు సంఘం సభ్యులు ఆరుట్ల ప్రసూన, తంగెళ్లపల్లి స్వరూప, చిన్నాల హారిక, వేముల కమల, మాదారపు రజని తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్ : ఎస్ఐ కర్ణాకర్



**ఇనుగుర్తి, జూలై 8 (పీపుల్స్ డైరీ) :** మండల పరిధిలోని అయ్యగారిపల్లి గ్రామంలో విద్యాభివృద్ధికి స్థానిక నాయకులు అందిస్తున్న సహకారం అభినందనీయమని ఇన్స్పెక్టర్ కరుణాకర్ కొనియాడారు. ఇనుగుర్తి మండలం అయ్య గారిపల్లి గ్రామ ఎంపీపీ పాఠ శాలలో మలిశెట్టి సోమయ్య జ్ఞాపకార్థం, మలిశెట్టి రవి, వారి సోదరుల ఆధ్వర్యంలో తన సొంత ఖర్చులతో విద్యా ర్థులకు ఉచిత నోట్ బుక్స్, పెన్నుల పంపిణీ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇన్స్పెక్టర్ కరుణాకర్ విద్యార్థుల కు స్వయంగా నోట్ బుక్స్, పెన్నులను అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై కరుణాకర్ మాట్లాడుతూ... విద్యార్థులు చిన్నతనం నుంచే క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్న చదువును వృధా చేయకుండా, సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాల న్నారు. మలిశెట్టి సోమయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు మలిశెట్టి రవి, సోదరులు స్పందించి, తన కుటుంబ సహకారంతో ప్రభుత్వ పాఠశాల పిల్లలకు ఈ సాయం అందించడం ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. స్వగ్రామంపై మక్కువతో విద్యాదానానికి పూనుకున్న ప్రతి ఒక్కరు ఆయనను అభినందించారు. విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేయడంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సేవా కార్యక్రమంలో సర్పంచ్ మలిశెట్టి శోభన్, ఉప సర్పంచ్ కొనతం జ్యోతి వెంకన్న, మాజీ ఎంపిటిసి మామిడి జనార్ధన్, మాజీ ఎంపిటిసి మాలోత్ మంజుల మంగ్య నాయక్, ముఖ్య నాయకులు భాగ్యమ్మ, ఉపేంద్ర, రాజు, అశోక్, శ్రీకాంత్‌లతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మొక్కజొన్న రైతులకు అన్యాయం జరగనివ్వం

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మధువంశీకృష్ణ



**చిట్యాల,జూలై 8 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మధు వంశీకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని ఇచ్చిన మాటకు కట్టుబడి రైతు పండించిన ప్రతి పంటకు మద్దతు ధర కల్పించి రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందన్నారు. మొక్కజొన్న రైతులకు అన్యాయం జరగనివ్వం అని జరిగితే పూర్తి బాధ్యత మాదేనని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు చెప్పినప్పటికీ ఏమీ తోచని పరిస్థితిలో ప్రభుత్వాన్ని అబాసుపాలు చేయడానికి సోమవారం మూడు మండలాల నాయకులతో చిట్యాల మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చేసిన ధర్నా సిగ్గుచేటని పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఇసుక బొగ్గు మాఫియా పేదల భూములను ఆక్రమించి చేసినటువంటి దుర్మార్గమైన పాలన ప్రజలు గమనించా రని అందుకే కర్రు కాల్చి వాత పెట్టారని మా భూపాలపల్లి ఎమ్మెల్యే సత్తన్న మచ్చలేని మనిషి తెల్లటి కాగితం అని ఎమ్మెల్యేపై చిల్లర మాటలు మానుకొని ప్రభుత్వంపై విమర్శలు చేయడం పద్ధతి కాదని హెచ్చరించారు. మొక్కజొన్న కొనుగోలులో రైతులకు ఏలాంటి అన్యాయం జరిగిన పూర్తి బాధ్యత వహిస్తూ వారికి న్యాయం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చిలుకల రాజకొమురు కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల సీనియర్ నాయకులు కొక్కుల సదానందం బుర్ర శ్రీనివాస్ గౌడ్ గుర్రపు తిరుపతి గౌడ్ దబ్బేట అనిల్ బుర్ర లక్ష్మణ్ గౌడ్ గంగాధరి రవీందర్ కట్కూరి నరేందర్ అల్లం రాజు ఏలేటిరామయపల్లి సర్పంచ్ కొడారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ వీరాచారి మరణం కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటు

## ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

**నల్లబెల్లి, జూలై 8 (పీపుల్స్ డైరీ) :** సిపిఎం సీనియర్ నాయకుడు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కామ్రేడ్ కడియాల వీరాచారి ఆకస్మిక మరణం ప్రజా ఉద్యమాలకు, కమ్యూనిస్టు నిర్మాణానికి తీరని లోటని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన వీరాచారి భౌతికకాయాన్ని పెద్దారపు రమేష్ సందర్శించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ, అమరజీవి కామ్రేడ్ వీరాచారి మార్క్సిజం సిద్ధాంతాలను వంటపట్టించుకుని, సమసమాజ స్థాపన కోసం తుది శ్వాస వరకు పనిచేశారని కొనియాడారు. నల్లబెల్లి మండలంలో అనేక భూ పోరాటాలను, ప్రజా ఉద్యమాలను వీరాచారి ముందుండి నడిపించారు. నీతి, నిజాయితీలతో జీవిస్తూ.. ఎన్ని నిర్బంధాలు, ఒత్తిళ్లు వచ్చినా తట్టుకొని కమ్యూనిస్టు ఆశయాల కోసం నిలబడ్డారు. "అలాంటి గొప్ప కామ్రేడును కోల్పోవడం ఎంతో బాధాకరం. ఆయన ఆశయ సాధన కోసం, వర్గ సామాజిక ఐక్యత బలోపేతానికి కృషి చేయడమే మనం వీరాచారికి ఇచ్చే నిజమైన, ఘనమైన నివాళి" అని రమేష్ పేర్కొన్నారు.


## కంటతడి పెట్టించిన అంతిమయాత్ర

వీరాచారి అంతిమయాత్రలో ఐక్య ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న పాడిన విప్లవ గీతాలు, స్మరణ గీతాలు అక్కడి వారిని కంటతడి పెట్టించాయి. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) పార్టీ మండల కార్యదర్శి దామ సాంబయ్య, సహాయ కార్యదర్శి మార్త నాగరాజు, సిపిఎం జిల్లా నాయకులు, మండల ప్రముఖులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని కామ్రేడ్ వీరాచారికి వీడ్కోలు పలికారు.



# మద్యం సేవించి వాహనం నడిపే వారిపై ప్రత్యేక నిఘా!

## వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ తీర్తాల సత్యనారాయణ




**మట్టెవాడ, జూలై 8 (పీపుల్స్ డైరీ) :** వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ డివిజన్ పరిధిలో జూలై మొదటి వారంలో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మొత్తం 226 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడగా, 82 మంది డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపు తూ పట్టుబబడినట్లుగా వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ తీర్తాల సత్యనారాయణ వెల్లడించారు. పట్టుబడిన వారందరినీ వారి కుటుంబ సభ్యులతో కలిసి పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించినట్లు ఏసీపీ సత్యనారాయణ తెలిపారు. అనంతరం రెండవ తరగతి న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిలో 217 మందికి జరిమానా విధించారు. అదేవిధంగా మరో తొమ్మిది మంది వాహనదారులకు జైలుశిక్ష విధించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వరంగల్ ట్రాఫిక్ డివిజన్ ఏసీపీ టి.సత్యనారాయణ మాట్లాడుతూ గతంలో ఏదైనా కారణంతో పోలీసు అధికారులు స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్లలో ఉన్న మోటార్ వాహనాలను సంబంధిత యజమానులు తమ వాహనాల అసలు పత్రాలను సమర్పించి సంబంధిత అధికారులను సంప్రదించి తిరిగి స్వాధీనం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా నగరంలో నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడపడం, వాహనాల సైలెన్సర్లను నిబంధనలకు విరుద్ధంగా మార్చి అధిక శబ్దంతో నడపడం వంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై కూడా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ స్పష్టం చేశారు. ఈ ప్రత్యేక తనిఖీల కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు కోదూరి సుజాత, పిట్టల వెంకన్న, కూజా ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 18 మందికి జరిమాన

**మట్టెవాడ, జూలై 08 (పీపుల్స్ డైరీ) :** వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రై/వ్ కేసులో 18 మందినిని కోర్టులో హాజరు పరచగా వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ అంకేశ్వరపు కమలాకర్ రూ. 15,100 జరిమాన విధించినట్లు వరంగల్ ట్రాఫిక్ సిఐ కోదూరి సుజాత తెలిపారు. అదేవిధంగా లైసెన్స్ లేకుండా వాహనం నడిపి పట్టుబడ్డ ఇద్దరు వాహనదారులకు వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రూ. 1,000 జరిమాన విధించినట్లు సీఐ సుజాత వెల్లడించారు.

# 3 లక్షల వరకు మరోసారి రుణమాఫీ చేయాలి : మల్లేష్




**చిట్యాల, జూలై 8(పీపుల్స్ డైరీ) :** రాష్ట్ర వ్యాప్తంగా గత కొన్ని సంవత్సరాల నుండి అధిక అత్యల్ప వర్షాలతో సరియైన పంట దిగుబడులు రాక సన్న చిన్నకారు రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని వారిని ఆదుకునేందుకు రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం మరోసారి రైతులకు సంబంధించిన 3 లక్షల వరకు ఉన్న పంట రుణాలను మాఫీ చేసే విధంగా చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన టేకుమట్ల మండల కేంద్రం లోని అంబేద్కర్ సెంటర్లో బుధవారం మాట్లాడుతూ రాష్ట్రంలో భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి 3 లక్షల వరకు పంట రుణమాఫీ చేసి స్వల్ప కాలిక పంట రుణాలకు మాత్రమే మాఫీ వర్తించే విధంగా రైతు రుణమాఫీ మార్గదర్శకాలను సవరించి అసలు వడ్డీ మొత్తం కలిపి రుణమాఫీ పథకానికి అర్హత కల్పించే విధంగా ప్రభుత్వం రుణమాఫీ అమలు చేయాలన్నారు.

# వైఎస్సార్ ఆశయ సాధనకు కృషి చేయాలి



**ఖమ్మం, జూలై 8 (పీపుల్స్ డైరీ) :** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజా హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయాయని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్ 77వ జయంతి వేడుకలను బుధవారం ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబి స్వర్ణకుమారి, ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణతో కలిసి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. అంతకు ముందు ఖమ్మం నగరంలోని 16వ డివిజన్, 7వ డివిజన్లతో పాటు ఖమ్మం రూరల్ మండలంలోని కొండాపురంలో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు దయాకర్ రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీఇంబర్స్‌మెంట్ వంటి పథకాలతో వైఎస్సార్ పేదల గుండెల్లో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని, కార్యకర్తలంతా ప్రభుత్వానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, బోడా మంగీలా ల్, ఏదులాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిన అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు తోట వీరభద్రం, నాయకులు కల్లెం వెంకట్ రెడ్డి, బండి జగదీష్, డివిఆర్ బాబు, మద్ది మల్లారెడ్డి, పుల్లయ్య, లింగాల రవికుమార్, మందడపు రామకృష్ణ రెడ్డి, మందడపు మనోహర్, ఉమ్మినేని కృష్ణ, భీమనాథుల అశోక్ రెడ్డి, కొప్పెర ఉపేందర్, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఏనుగు వెంకట్ రెడ్డి, షేక్ ఇమామ్, చింతమల్ల గురుమూర్తి, బోడా శ్రావణ్ కుమార్, తాళ్లూరి రాము, చంద్రు నాయక్, బాణోతు దివ్య, బట్టపోతుల సతీష్, చల్లా కృష్ణారెడ్డి, హారిక నాయుడు, మొగిలిచర్ల సైదులు, ఎయిర్‌టెల్ నర్సింహారావు, వెనిగళ్ళ నాగేశ్వరరావు, ఆటోప్రసాద్, నాగరాజు, విప్లవ్ కుమార్, మద్ది వీరారెడ్డి, వెంపటి రవి, పంతులు నాయక్, చింతమల్ల రవి, బండి సతీష్, కన్నెటి అనిల్, తంబి, కరాటే వేణు, ఉపేందర్, రాజు, తిరుపతమ్మ, రుడావత్ రమాదేవి, కన్నెగంటి రావు పాల్గొని వైఎస్సార్‌కు నివాళులు అర్పించారు.



# సంక్షేమ పథకాల ప్రధాత వైస్సార్

## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి

**శాయంపేట, జూలై 8,(పీపుల్స్ డైరీ) :** దివంగత మాజీ ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నిరుపేదల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ క్రమంలో వైఎస్సార్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు కాంగ్రెస్ హయాంలో వైయస్సార్ ప్రవేశపెట్టారని కొనియాడారు. ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్, ఫీజు రియంబర్స్మెంట్ లాంటి చారిత్రాత్మకమైన పథకాలు ప్రవేశపెట్టిన ఘనత వైఎస్ఆర్ ది అని అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మారపెల్లి రవీందర్, చల్లా చక్రపాణి, దుబాసి కృష్ణమూర్తి, డిటి రెడ్డి, కొమ్ముల సదానందం, మారపల్లి కట్టయ్య, లడే రాజ్ కుమార్, రామ్ రెడ్డి ,మసికే కుమార్, రంగు బాబు పాల్గొన్నారు.

# కేసముద్రం మార్కెట్ యార్డ్‌లో వైఎస్సార్ జయంతి వేడుకలు




**కేసముద్రం, జూలై 8 (పీపుల్స్ డైరీ) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను కేసముద్రం వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఘనంగా నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మాట్లాడిన ఎంపీ బలరాం నాయక్ దేశంలోనే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ దే అని కొనియాడారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రైతాంగానికి కొండంత అండగా నిలిచాయన్నారు. నాటి రోజుల్లో ఆయన తీసుకున్న ఉచిత విద్యుత్ నిర్ణయం, రైతుల రుణమాఫీ వంటి చారిత్రాత్మక నిర్ణయాలు వ్యవసాయ రంగాన్ని ఎలా నిలబెట్టాయో గుర్తు చేశారు. వైఎస్సార్ ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం ముందుకెళ్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు దసురు నాయక్, డిసి అధికార ప్రతినిధి అంబటి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బానోత్ వెంకన్న, ఆర్టిఏ మెంబర్ రావుల మురళి, ఇనుగుర్తి మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్, మాజీ జెడ్పిటిసి కదిరి సురేందర్, సారంపల్లి మోహన్ రెడ్డి, వేముల శ్రీనివాస్ రెడ్డి, రాంబాబు, శ్రీరామ్ కిరణ్, చిలువేరు సమ్మయ్య గౌడ్, బానోత్ బధ్య, మాజీ ఎంపిటిసి బాలు, పోలేపల్లి వెంకట్ రెడ్డి రషీద్ ఖాన్ గ్రామ పార్టీ అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ జయంతి



**మట్టెవాడ, జూలై 08 (పీపుల్స్ డైరీ):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కొండా దంపతుల నాయకత్వంలో బుధవారం కొండా పటేల్ కాలనీలో వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో హరిజన గిరిజన బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఇందిరమ్మ రాజ్యం కోసం పాటుపడిన గొప్ప మహానేత అని కొనియాడారు. రాజశేఖర్ రెడ్డి ఆశయాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను, కొండా అభిమానులను కోరారు. ఈ కార్యక్రమంలో కొండా పటేల్ కాలనీ అధ్యక్షుడు దౌడు నాగరాజ్, కాంగ్రెస్ నాయకులు బూర మహేందర్, ఎస్కే ఇస్మాయిల్, సర్దార్ జస్వీర్ సింగ్, ఠాగూర్ బజరంగ్ సింగ్, శ్యామల, మార్క్ వాడపల్లి రవి, రామగిరి శ్రీవిద్య, రేణుక, హుస్సేన్, గూడూరు రవళిక, రబ్బాని, నాజియా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



**గోవిందరావుపేట, జూలై 8(పీపుల్స్ డైరీ) :** దివంగత నేత మాజీముఖ్యమంత్రి ఎలుగుసు రాజశేఖర్ రెడ్డిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా చూసుకోవాలని ములుగు జిల్లా కార్మిక శాఖ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు, వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా బుధవారం గోవిందరావుపేట మండల కేంద్రంలో 163 వ జాతీయ రహదారి ప్రక్కన వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా మిఠాయిలు పంచి ఘనంగా జన్మదిన వేడుకలు జరిగాయి, ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ నాటి నుండి నేటి వరకు ప్రజల ఆధారాభిమానాలను చూర గోని ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఏకైక నాయకులు వైఎస్ఆర్ అని ఆయన కొనియాడారు. జయంతి వేడుకల్లో ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దాల నాగమణి, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# మచ్చలేని నాయకుడు డాక్టర్ వైఎస్సార్

**పెద్దకడబూరు, జూలై 8 (పీపుల్స్ డైరీ) :** మంత్రాలయం శాసనసభ్యులు వై బాలనాగిరెడ్డి వైఎస్ఆర్సిపి కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి ఆదేశాల మేరకు పెద్దకడబూరు మండల కేంద్రంలో 77వ వైయస్సార్ జయంతి ఘనంగా నిర్వహించారు వైయస్సార్ విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు ఆయన సేవలు కొనియాడారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో మళ్లీ వైసీపీ సర్కార్ జండా ఎగరవేయడం తధ్యమని బాపురం రామ్మోహన్ రెడ్డి పురుషోత్తం రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏపీ సీఎం చంద్రబాబునాయుడు సమక్షంలో 'నేను ఇంకా జీవించి ఉండటానికి కారణం రాజశేఖరరెడ్డి గారు. ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ' అని ఓ మహిళ ధైర్యంగా ప్రకటించింది. అందుకే ఆయన దేవుడయ్యాడు అని మహిళ ప్రకటించడం పట్ల వైఎస్సార్ పట్ల ప్రేమకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఏన్కూరులో ఘనంగా వైఎస్ఆర్ జయంతి



**ఏన్కూరు, జులై 8 (పీపుల్స్ డైరీ) :** ఏన్కూరులో బుధవారం ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ డాక్టర్ .వా. రాజశేఖర రెడ్డి జయంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉమ్మడి రాష్ట్ర అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు,మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం నాయక్,మాజీ చైర్మన్ లాలు నాయక్, పార్టీ మండల మాజీ ప్రెసిడెంట్ స్వర్ణ నరేందర్, వాసిరెడ్డి నాగేశ్వరరావు, మేడా ధర్మారావు, ముక్తి వెంకటేశ్వర్లు, మాలోత్ నరసింహారావు, పఠాన్ మజీద్ ఖాన్,పూర్ణకంటి మైసారావు, జగ్గా, రవి, నరసింహారావు,నరేష్ పాల్గొన్నారు.

# ప్రజా పక్షపాతి, కామ్రేడ్ కడియాల వీరాచారికి విప్లవ జోహార్లు!

**నల్లబెల్లి, జూలై 8 (పీపుల్స్ డైరీ) :** నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ, నమ్మిన సిద్ధాంతం కోసం చివరి శ్వాస వరకు పనిచేసిన సిపిఎం సీనియర్ నాయకుడు కామ్రేడ్ కడియాల వీరాచారి మంగళవారం సాయంత్రం గుండెపోటుతో కన్నుమూశారు. ఆయన మరణం పార్టీకి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటు. ఈ సందర్భంగా నల్లబెల్లి మండల సిపిఎం పార్టీ కమిటీ తరపున ఆయనకు ఘన నివాళులర్పిస్తూ, విప్లవ జోహార్లు తెలిపారు.

## ఐదు దశాబ్దాల నిస్వార్థ సేవ

గత 50 సంవత్సరాలుగా సిపిఎం చూపిన బాటలో నడుస్తూ, పేద ప్రజల హక్కుల కోసం వీరాచారి నిరంతరం శ్రమించారు. నిస్వార్థ రాజకీయాలకు ఆయన నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు. ఎందరో నాయకులు కాలక్రమేణా దారులు మారినా, వీరాచారి మాత్రం పేద ప్రజల పక్షాన నిలబడాలనే సిపిఎం ఆశయాల నుండి అంగుళం కూడా పక్కకు జరగలేదు.

## ఆసరవెల్లి గ్రామ సాధకుడు

ఆసరవెల్లి గ్రామానికి సంబంధించి మొట్టమొదట సర్వే నెంబరును సేకరించి, సిపిఎం నాయకత్వానికి వివరించి, ప్రభుత్వ నిర్బంధాలను సైతం తట్టుకొని నిలబడి ఆ గ్రామాన్ని సాధించిన ఘనత ఒక్క కామ్రేడ్ వీరాచారికి మాత్రమే దక్కుతుంది.

## భూపోరాటాల్లో అగ్రగామి పాత్ర

గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు భూమి దక్కాలనే లక్ష్యంతో సాగిన ఎన్నో భూపోరాటాలకు వీరాచారి నాయకత్వం వహించారు. ముఖ్యంగా భూస్వాముల అక్రమ ఆక్రమణలను ఎదిరించి, పోడు భూములను నమ్ముకున్న గిరిజన, వెనుకబడిన వర్గాల రైతులకు అండగా నిలిచారు. అటవీ శాఖ అధికారుల వేధింపులను, పోలీసుల లాఠీఛార్జీలను లెక్కచేయకుండా, పేద రైతులకు పట్టాలు వచ్చే వరకు అలుపెరగని పోరాటం చేశారు. ఇళ్ల స్థలాలు లేని నిరుపేద లకు స్థలాల సాధన కోసం మండల కేంద్రంలో అనేక ధర్నాలు, రాస్తారోకోలను ముందుండి నడిపించారు.


## కార్యకర్తలకు కొండంత ధైర్యం

పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా "నేనున్నాను" అంటూ ధైర్యాన్ని నింపి ముందుండి నడిపించిన నాయకుడు వీరాచారి. ఇళ్ల స్థలాల సమస్యలు, పోడు రైతుల భూముల సమస్యలు, రైతాంగం, వ్యవసాయ కూలీల ఇబ్బందులు అన్ని వర్గాల ప్రజల హక్కుల సాధన కోసం ఆయన నిరంతరం పోరాడారు.

## చివరి శ్వాస వరకు ప్రజల కోసమే..

మరణానికి కొన్ని రోజుల ముందు, అనగా ఒకటవ తారీఖు నాడు కూడా ఉపాధి హామీ చట్టం పథకంలోని సమస్యలపై నల్లబెల్లి గ్రామపంచాయతీ సర్పంచ్‌ను కలిసి, కార్మికులను ఆదుకోవాలని చివరిసారిగా మాట్లాడారు. మంగళవారం సాయంత్రం 5 గంటలకు తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన ఆయన, చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. చివరి శ్వాస వరకు ప్రజా సమస్యల గురించే ఆలోచించిన కామ్రేడ్ కడియాల వీరాచారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ, ఆయన కుటుంబ సభ్యులకు నల్లబెల్లి మండల సిపిఎం పార్టీ కమిటీ తరపున లోతైన సానుభూతిని తెలియజేస్తున్నాము. కామ్రేడ్ వీరాచారి మన మధ్య లేకపోయినా, ఆయన ఐదు దశాబ్దాల పాటు నడిపిన పోరాటాలు, వదిలివెళ్లిన విప్లవ స్ఫూర్తి ఎల్లప్పుడూ మనల్ని నడిపిస్తాయి.

# ముగిసిన కామ్రేడ్ వీరాచారి అంతిమయాత్ర



**నల్లబెల్లి, జూలై 8 (పీపుల్స్ డైరీ) :** సిపిఎం జిల్లా ఉపాధ్యక్షులు, నల్లబెల్లి మండలం శనిగరం గ్రామ నివాసి కామ్రేడ్ వీరాచారి అంత్యక్రియలు బుధవారం శనిగరం గ్రామంలో ముగిశాయి. ఆయన భౌతికకాయానికి పలువురు రాజకీయ, ప్రజాసంఘాల నాయకులు నివాళులర్పించారు. వీరాచారి అంత్యక్రియల్లో మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొని, ఆయన పార్థివదేహంపై పూలమాల ఉంచి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వీరాచారి మరణం ప్రజా ఉద్యమాలకు, ఈ ప్రాంతానికి తీరని లోటని, నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం శ్రమించిన నిఖార్సైన నాయకుడని కొనియాడారు. వారి కుటుంబ సభ్యులకు తన గాఢ సానుభూతిని తెలియజేశారు. కామ్రేడ్ వీరాచారి అంతిమయాత్రలో నల్లబెల్లి మండల బిఆర్ఎస్ నాయకులు బానోత్ సారంగపాణి, చెట్టుపెల్లి మురళీధర్, గందె శ్రీనివాస్ గుప్తా, స్థానిక గ్రామ సర్పంచ్ అశోక్, రంగాపురం మాజీ సర్పంచ్ చీకటి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు సిపిఎం జిల్లా స్థాయి ముఖ్య నాయకులు, వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, శనిగరం గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వీరాచారికి కన్నీటి వీడ్కోలు పలికారు.

# వైద్య కళాశాలకు కామ్రేడ్ వీరాచారి భౌతికకాయం అప్పగింత



**నల్లబెల్లి, జూలై 8 (పీపుల్స్ డైరీ) :** సమాజ మార్పు కోసం, పేద ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన ఒక గొప్ప నాయకు డు మరణంలోనూ ఆదర్శంగా నిలిచారు. సిపిఎం జిల్లా ఉపాధ్యక్షులు, నల్లబెల్లి మండలం శనిగరం గ్రామ నివాసి కామ్రేడ్ వీరాచారి శ్వాస విడిచారు. ఆయన మరణవార్త వినగానే శనిగరం గ్రామం ఒక్కసారిగా శోకసంద్రంలో మునిగిపోయింది. ఆయన భౌతికకాయాన్ని కడసారి చూసేందుకు ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు భారీగా తరలివచ్చారు. అయితే సాంప్రదాయ పద్ధతులకు భిన్నంగా ఆయన అంత్యక్రియల ఉదంతం ఒక కొత్త చరిత్రను లిఖించింది. మృతదేహాన్ని దహనం చేయడం లేదా భూస్థాపితం చేయడం వంటి పాత పద్ధతులకు కుటుంబ సభ్యులు స్వస్తి పలికారు. కామ్రేడ్ వీరాచారి బతికున్న కాలంలోనే ఒక విప్లవాత్మకమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. మూఢనమ్మకాలను పారద్రోలి, శాస్త్రీయ దృక్పథాన్ని సమాజంలో పెంచాలని ఆయన ఎప్పుడూ ఆకాంక్షించేవారు. అందులో భాగంగానే తన మరణానంతరం భౌతికకాయాన్ని వైద్య పరిశోధనలకు ఇవ్వాలని నిర్ణయించుకు న్నారు. తన దేహం మట్టిలో కలిసిపోవడం కంటే, వైద్య విద్యార్థుల చదువుకు ఉపయోగపడాలని ఆయన కోరుకున్నారు. తండ్రి ఆశయానికి, ఆయన నమ్మిన సిద్ధాంతానికి కుటుంబ సభ్యులు పూర్తి మద్దతుగా నిలిచారు. దుఃఖంలో ఉన్నప్పటికీ, గుండె నిబ్బరం చేసుకొని వీరాచారి చివరి కోరికను నెరవేర్చారు. శనిగరం గ్రామంలో కామ్రేడ్ వీరాచారి అంతిమ యాత్ర అత్యంత విప్లవాత్మక వాతావరణంలో సాగింది. ఎర్రజెండాల నీడలో, విప్లవ నినాదాల మధ్య ఆయన భౌతికకాయాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ ఊరేగింపులో వందలాది మంది సిపిఎం కార్యకర్తలు, శ్రేయోభిలాషులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్ : తుంబూరు

**ఖమ్మం, జూలై 8 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సిఫారసుతో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేశారు. బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 75 మంది లబ్ధిదారులకు సుమారు రూ.27 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. మంత్రి పొంగులేటి ఆదేశాల మేరకు క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి లబ్ధిదారులకు ఈ చెక్కులను స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిరుపేదలకు, ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరంలా మారిందని, మంత్రి పొంగులేటి చొరవతో ఉమ్మడి జిల్లాలోని ఎందరో నిరుపేదలకు వైద్య, ఆర్థిక సాయం అందుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి, ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రైల్వే ప్రాజెక్ట్‌ల పెండింగ్ భూసేకరణ అంశాలపై సమీక్ష



**ఖమ్మం, జూలై 8 (పీపుల్స్ డైరీ) :** న్యూఢిల్లీ కేబినెట్ సెక్రటేరియట్ నుండి సెక్రటరీ (కో-ఆర్డినేషన్) మనోజ్ గోవిల్ బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కలెక్టరేట్ నుండి పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలచే తెలంగాణలో చేపట్టిన నీటి పారుదల, రైల్వే ప్రాజెక్టుల పురోగతిని, కాజీపేట--విజయవాడ మూడో రైల్వే లైన్ (విద్యుదీకరణతో సహా) ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాకు సంబంధించి కాజీపేట--విజయవాడ మూడో రైల్వే లైన్ విద్యుదీకరణ ప్రాజెక్టు కోసం పెండింగ్‌లో ఉన్న 0.786 హెక్టార్ల భూసేకరణను 2026 మే నెలలో పూర్తి చేసి సమస్యను పరిష్కరించినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ వీడియో కాన్ఫరెన్స్‌లో వెల్లడించారు. కాన్ఫరెన్స్‌లో ఎస్డీసి సదానందం, సంబంధిత శాఖల అధికారులు, కలెక్టరేట్ భూసేకరణ విభాగ అధికారులు, తదితరులున్నారు.

## వైఎస్సార్ ఆశయాల సాధనే నిజమైన నివాళి



**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) జూలై 8 (పీపుల్స్ డైరీ) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను ఇల్లందులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఎంసీ చైర్మన్ బానోతు రాంబాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మడుగు సాంబమూర్తి ముఖ్య అతిథులుగా హాజరై వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి వైఎస్సార్ అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ, 108 అత్యవసర వైద్య సేవలు, రైతులకు ఉచిత విద్యుత్, జలయజ్ఞం వంటి సంక్షేమ, అభివృద్ధి పథకాల ద్వారా ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. వైఎస్సార్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఇల్లందు పట్టణ మండల అధ్యక్షులు బోళ్ళ సూర్యం, మండల రామ్ మహేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ పెండల రాజు, సుదర్శన్ కోరి, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంఘాల ప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని ప్రైవేట్ స్కూల్స్‌పై చర్యలు తప్పవు : ఎంఈఓ కుమారస్వామి



**మొగుళ్ళపల్లి, జులై 8 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను విధిగా పాటించాలని మండల విద్యాశాఖ అధికారి లింగాల కుమారస్వామి సూచించారు. బుధవారం మండలంలోని పర్లపల్లి గ్రామంలోని ప్రైవేటు పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ పాఠశాల అకాడమిక్ నివేదికలను, అడ్మిషన్ రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ. ప్రైవేటు పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనల మేరకు విద్యార్థుల సంఖ్యకు తగిన విధంగా వసతులు ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అర్హత గల ఉపాధ్యాయులను మాత్రమే నియమించి, బోధన కొనసాగించాలన్నారు. విద్యార్థులు పాఠశాలలో చేరిన లేదా వదిలి వెళ్ళిన అట్టి సమాచారము ను వెనువెంటనే యుడైస్ ప్లేస్‌లో అప్డేట్ చేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనలను పాటించని పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. ఆయన వెంట ఎంఆర్పీ సీసీఓ. వేణు ఉన్నారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్‌కు సర్పంచ్ లక్ష్మి వినతి

**చిట్యాల, జూలై 8 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రస్తుతం సుమారు 294 మంది బాలురు, బాలికలు విద్యనభ్యసిస్తున్నారని వీరిలో అధిక శాతం మంది మారుమూల గ్రామాలు మరియు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందినవారు కాబట్టి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని చిట్యాల గ్రామ సర్పంచ్ తౌటం లక్ష్మి బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచి లక్ష్మి మాట్లాడుతూ అనేక మంది విద్యార్థులు ప్రతిరోజూ దూర ప్రాంతాల నుండి కళాశాలకు వచ్చి విద్యనభ్యసిస్తున్నారని విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని చిట్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొత్తగా మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టడం అత్యవసరం అన్నారు. మారుమూల ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు పోషకాహారం అందించడం అత్యవసరం అని విద్యార్థుల శారీరక మానసిక ఎదుగుదలకు పోషకాహారం అవసరం అని తెలిపారు. మధ్యాహ్న భోజనం అమలుతో విద్యార్థుల హాజరు శాతం పెరగడానికి ఈ పథకం దోహదపడుతుందన్నారు.

## పూర్తి చేసిన ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణ వంద శాతం జరగాలి

### రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ఖమ్మం, జూలై 8 (పీపుల్స్ డైరీ) :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ పూర్తయినట్లు, పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలు ఓటర్లచే పూరించి తిరిగి బిఎల్ఓకి ఇవ్వడం వంద శాతం జరగాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ... ఎస్ఐఆర్ కార్యక్రమంలో ఓటర్లకు పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలు వివరాలు, ఓటరుచే పూర్తిచేసిన మీదట తిరిగి బిఎల్ఓకు అప్పగించడం కీలకమని అన్నారు. ఓటరు వివరాలతో పూర్తిచేసిన ఫారాలు బిఎల్ఓ తీసుకున్న మీదట అట్టి ఫారాలు డిజిటలైజేషన్ చేస్తారని, ఇట్టి వారి పేర్లు మాత్రమే ఓటరు డ్రాఫ్ట్ రోల్ లో వస్తాయని అన్నారు. ఎన్యుమరేషన్ ఫారాల్లో వివరాలు పూర్తి చేసి అందించని ఓటరు పేర్లు డ్రాఫ్ట్ రోల్ లో వుండే విధంగా ప్రతి ఒక్క ఓటరు తమ ఎన్యుమరేషన్ ఫారాలు పూర్తి చేసి అందించాలని, ఈ ప్రక్రియలో ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు భాగస్వామ్యం కావాలని అన్నారు. ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాలు అందజేసి, వాటిని పూరించిన పిదప తిరిగి స్వీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియ చేపడుతున్నామని తెలిపారు. ఈ దశలో బూత్ లెవల్ ఏజంట్ లు ఓటరు ఎన్యుమరేషన్ ఫారాలు పూర్తి చేసి, బూత్ స్థాయి అధికారులకు అందజేసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ 99.07 శాతం పూర్తయినట్లు, కేవలం 3744 మంది ఓటర్లకు సంబంధించి అందుబాటులో లేకపోవడం, వివరాలు ట్రెస్ కాకపోవడంతో పంపిణీ కాలేదని కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు 31.57 ఎన్యుమరేషన్ ఫారాలు ఓటరుచే వివరాలు పూరించిన మీదట తిరిగి తీసుకున్నట్లు, డిజిటలైజేషన్ ప్రక్రియ చేపడుతునట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్డీసి సదానందం, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ఎం.ఏ.రాజు, డిటి అన్సారీ, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి అన్నెం గోపాల్ రావు, బిజెపి పార్టీ ప్రతినిధులు భూక్యా శ్యామసుందర్ నాయక్, వి.రాజేష్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు బెల్లం వేణుగోపాల్, కె.వెంకట్ రావు, మంకెన రమేష్, ఆల్ల రాంబాబు, కోడిరెక్క ఉమాశంకర్, బిఆర్ఎస్వి ప్రతినిధి లింగనబోయిన సతీష్ బాబు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పసుమర్తి శ్రీనివాస్, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణ ప్రసాద్, సిపిఎం పార్టీ ప్రతినిధి డి.తిరుపతి, సిపిఐ ఎం పార్టీ ప్రతినిధులు నెల్లూరి వీరబాబు, బీఎస్పీ పార్టీ ప్రతినిధి నాగేశ్వరరావు, తదితరులున్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### రెండు, మూడు రోజుల పాటు జ్వరం, జలుబు ఉంటే తప్పనిసరిగా పీహెచ్‌సీని సందర్శించాలి - కలెక్టర్

**ఖమ్మం, జూలై 08 (పీపుల్స్ డైరీ) :** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. జ్వరం, జలుబు, దగ్గు లేదా ఇతర అనారోగ్య లక్షణాలు రెండు నుంచి మూడు రోజుల పాటు కొనసాగితే వాటిని ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా తప్పనిసరిగా సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)ను సందర్శించి వైద్య పరీక్షలు చేయించు కోవాలని కలెక్టర్ తెలిపారు. స్వీయ చికిత్సకు పాల్పడకుండా వైద్యుల సూచనల మేరకు చికిత్స తీసుకోవడం ద్వారా వ్యాధులు తీవ్రం కాకుండా నివారించవచ్చని అన్నారు. సీజనల్ వ్యాధుల నివారణలో వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండే పరిస్థితులను పూర్తిగా నివారించాలని, నిల్వ నీటిలోనే దోమలు వృద్ధి చెంది డెంగీ, మలేరియా, చికన్‌గున్యా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఇళ్లలో ఉపయోగించకుండా ఉన్న పాత టైర్లు, పాత ఎయిర్ కూలర్లు, పూల కుండీలు, కొబ్బరి చిప్పలు, డబ్బాలు, బకెట్లు, ఇతర పాత్రల్లో నీరు నిల్వ ఉండకుండా తరచూ పరిశీలించి శుభ్రం చేయాలని సూచించారు. ఇంటి నీటి ట్యాంకులను కూడా క్రమం తప్పకుండా శుభ్రం చేయడంతో పాటు మూతలు వేసి ఉంచాలని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజలు, స్థానిక సంస్థలు, వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేస్తే సీజనల్ వ్యాధులను సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు. జ్వరం, జలుబు, ఒళ్లునొప్పులు, తలనొప్పి లేదా ఇతర అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి లేదా సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి వైద్య సేవలు పొందాలని, ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించడం ద్వారా తమ కుటుంబాన్ని, సమాజాన్ని సీజనల్ వ్యాధుల బారిన పడకుండా కాపాడవచ్చని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## రెండు బైకులు ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు

**కేసముద్రం, జూలై 8 (పీపుల్స్ డైరీ) :** కేసముద్రం మండలం బోడమంచ తండా సమీపంలో రెండు బైకులు ఢీకొన్న ప్రమాదంలో బానోత్ వినేష్ (29) తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే 108 వైద్య సేవలకు సమాచారం ఇవ్వడంతో బయ్యారం 108 సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకుని బాధితుడికి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. సమయానికి స్పందించిన 108 సిబ్బంది ఈఎంటి విమలదేవి, పైలట్ జెల్లీ ప్రశాంత్ లను బాధితుడి బంధువులు, ఆసుపత్రి సిబ్బంది అభినందించారు.

## మేడారంలో ఆదుపు తప్పిన కారు

**గోవిందరావుపేట, జూలై 8(పీపుల్స్ డైరీ) :** తాడ్వాయి మండల పరిధి మేడారం సమ్మక్క -సారలమ్మ జాతర వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో కారు అదుపుతప్పి నార్లాపూర్ సమీపంలోని పొలాల్లోకి తీసుకు వెళ్లడం జరిగింది, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన కథనం ప్రకారం కరీంనగర్ జిల్లాకు చెందిన భక్తులు షిఫ్ట్ కారులో ప్రయాణిస్తున్న అదుపుతప్పి పక్కకు తీసుకువెళ్లడంతో కారులో ఉన్నవారికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు,

## ములుగు జిల్లా ఏఆర్ కానిస్టేబుల్ అనుమానాస్పద మృతి

### భార్య, కుమారుడిపై హత్య కేసు నమోదు

**నల్లబెల్లి, జూలై 8 (పీపుల్స్ డైరీ) :** నల్లబెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని దస్తగిరిపల్లి గ్రామంలో ఒక ఏ.ఆర్. కానిస్టేబుల్ హత్యకు గురైనట్లు స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) సాయి ప్రసన్నకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కుటుంబ గొడవల నేపథ్యంలోనే ఈ దారుణం జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.ములుగు జిల్లాలో ఏ.ఆర్. కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ అంకూస్ (58), తండ్రి: యాకూబ్, నల్లబెల్లి మండలం దస్తగిరిపల్లి గ్రామంలో నివసిస్తున్నారు. జూలై 7వ తేదీ సాయంత్రం ఆయన నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందారు. అయితే, అంకూస్ మృతదేహంపై పలు గాయాలు ఉండటం, చెవి నుండి రక్తస్రావం జరగడాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.

### కుటుంబ సభ్యులే నిందితులు

పోలీసుల ప్రాథమిక విచారణలో, గత కొంతకాలంగా ఇం ట్లో జరుగుతున్న కుటుంబ గొడవల కారణంగానే మృతుడి భార్య ఫాతిమా బేగం, కుమారుడు అయూబ్ పాషాలు కలిసి అంకూస్‌పై తీవ్రంగా దాడి చేసి హత్య చేసినట్లు వెల్లడైంది.

### పోలీసుల దర్యాప్తు

మృతుడి సోదరి, మైసంపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్





మహబూబ్ బీ (65) ఇచ్చిన ఫిర్యాదు మేరకు నల్లబెల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులైన భార్య ఫాతిమా బేగం, కుమారుడు అయూబ్ పాషాలపై హత్య కేసు నమోదు చేసి, దర్యాప్తును ముమ్మరం చేసినట్లు ఎస్సై సాయి ప్రసన్నకుమార్ వివరించారు.

## ప్రజారోగ్య కార్యక్రమాల అమలులో సమన్వయంతో ముందుకు సాగాలి

### ప్రజారోగ్య కార్యక్రమాల అమలుపై వైద్య అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, జూలై 8 (పీపుల్స్ డైరీ) :** జిల్లాలో అమలవుతున్న ప్రజారోగ్య కార్యక్రమాలను శాఖల సమన్వయంతో వంద శాతం లక్ష్యంతో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ వైద్య అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి జాతీయ నులి పురుగుల నివారణ, డెంగ్యూ నివారణ, టిబి ముక్త్ భారత్, సంకల్ప్ కార్యక్రమాల అమలు, తల్లి-శిశు ఆరోగ్య పరిరక్షణ, ఆసుపత్రులలో మౌళిక వసతులు, క్షేత్ర స్థాయి వైద్య సేవలపై వైద్య, సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు జాతీయ నులి పురుగుల నివారణ, సంకల్ప్ కార్యక్రమం, టిబి ముక్త్ భారత్, డెంగ్యూ నివారణ కార్యక్రమాల అమలు, లక్ష్యాలు, ఇప్పటి వరకు సాధించిన పురోగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ... జూలై 13న నిర్వహించనున్న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో 1 నుండి 19 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పని సరిగా అందించాలని, ఏ కారణంతోనైనా మాత్రలు తీసుకోలేని వారికి జూలై 20న నిర్వహించే మాప్-అప్ కార్యక్రమంలో తప్పకుండా మాత్రలు





అందించాలని సూచించారు. అంగన్‌వాడీ, పాఠశాల విద్యాశాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖ, డిగ్రీ కళాశాలలు, వృత్తిపర మైన కళాశాలలు, సంక్షేమ శాఖలు ఆరోగ్య శాఖతో సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రతి పాఠశాల, కళాశాల, విద్యాసంస్థకు ఏ వైద్య బృందం వెళ్లాలనే అంశంపై ముందుగానే పకడ్బందీగా మ్యాపింగ్ చేయాలని, ప్రతి బృందానికి స్పష్టమైన బాధ్యతలు అప్పగించాలని తెలిపారు. పిల్లలకు నిర్దేశిత మోతాదు లోనే మాత్రలు అందించాలని, నులిపురుగుల ఇన్ఫెక్షన్లు, రక్తహీనత నివారణలో ఈ మాత్రలు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. నిర్లక్ష్యం కారణంగా తల్లి లేదా శిశు మరణం సంభవించినట్లు తేలితే సంబంధిత వైద్య అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ... హైరిస్క్ గర్భిణీలను ముందుగానే గుర్తించడం ద్వారా తల్లి, శిశు మరణాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఆశా కార్యకర్తలకు ఈ అంశంపై మరింత అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, డీసీహెచ్ఎస్ రాజశేఖర్ గౌడ్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెం డెంట్ నరేందర్, అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రవీణ, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్ రావు, డాక్టర్ ప్రదీప్ బాబు, ఆర్ఎంఓ డాక్టర్ రాంబాబు, ఆర్ఎంఓ జిజిహెచ్ డాక్టర్ రాజేంద్రప్రసాద్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రవికుమార్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ బిందు శ్రీ, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ మోతియా, డాక్టర్ అరుణ, డెమో సుబ్రహ్మణ్యం, వైద్యాధికారులు, మునిసిపల్ కమీషనర్ లు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT RATNA GRAPHICS, 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPP : POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013, PUBLISHED AT H.NO. 3-4-396, NEW RAYAPURA, HANAMKONDA, WARANGAL, TELANGANA - 506001.
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com